తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్: రత్నం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
21 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 101
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఓటుకు నోటు కేసు...బదిలీ కుదరదు

- ఊహాజనిత అంశాలతో పిటిషన్ దాఖలు
- కేసు వివరాలను రేవంత్‌కు రిపోర్ట్ చేయొద్దు
- ఏసిబికి ఆదేశాలు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,
సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అలాగే సిఎం రేవంత్‌కు ఊరట దక్కింది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం

-మిగతా 2 లో



## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

- హైడ్రాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం
- ధరణి, రుణమాఫీ తదితర అంశాలపైనా చర్చ

హైదరాబాద్,
తెలంగాణ మంత్రివర్గ సమావేశం శనివారం సాయంత్రం జరుగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగున్న ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చకు రానున్నా యి. ముఖ్యంగా హైడ్రాకు సంబంధిం సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నది. హైడ్రా చట్టబద్ధతపై కేబినెట్‌లో మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. హైడ్రాపై వెంటనే ఆర్డినెన్స్ జారీ చేసే అవకాశం ఉంది. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలకు ఉన్న విశేష

-మిగతా 2 లో



## కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

- తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది
- కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు
- టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది
- మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు

ముంబయి, కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు. తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని

-మిగతా 2 లో



## కౌలు రైతులను నిండా ముంచారు

- వారికి ఇచ్చిన హామీలపై మాట తప్పారు
- బీఆర్ఎస్ నేత కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,
రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఒట్టిదేనని తేలిపోయిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టిన విషయంపై బీఆర్ఎస్ వర్కింగ్

-మిగతా 2 లో



## లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు

- ఇది క్షమించరాని నేరం..సిబిఐ విచారణ జరగాలి
- కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇది క్షమించరాని నేరమని.. దీనిపై సీబీఐ దర్యాప్తు జరిపించాలన్నారు.

-మిగతా 2 లో




## హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు

- 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
- రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- మూడు యూనివర్సిటీలకు పేర్లు మారుస్తూ నిర్ణయం
- తెలంగాణ కేబినేట నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

హైదరాబాద్,
హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ

-మిగతా 2 లో



## రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్,
తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్,

-మిగతా 2 లో

## సింగరేణి కార్మికులకు దసరా బోనస్



- రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కొక్కరికి లక్షా 90వేల బోనస్ ప్రకటన
- ఒప్పంద కార్మికులకు 5వేల చొప్పున బోనస్
- వివరాలు వెల్లడించిన డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్
సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దసరా పండుగకు ముందుగానే సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-మిగతా 2 లో



## శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి

- ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా
- నివేదిక ఇవ్వాని కోరని జెపి నడ్డా

న్యూఢిల్లీ,
తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం

(మొదటి తరువాయి)

మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీ అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని




విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సింగరేణి కార్మికులకు దసరా బోనస్

(మొదటి తరువాయి)

తెలిపారు. అలాగే లాభాల్లో వాటా కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సింగరేణిది కీలక పాత్ర అని.. లాభాల్లో వాటాను దసరా ముందు కార్మికులకు అందిస్తున్నామన్నారు. కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1.90 లక్షల చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ ప్రకటించారు. దసరా ముందు లాభాల్లో వాటా పంచి కార్మికుల కుటుంబాల్లో ఆనందం చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకోసం రూ.796 కోట్లు కేటాయించామన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిపాదన మేరకు సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారు. సింగరేణి కార్మికులకు బోనస్ ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చింది. దాంతో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటిస్తున్నాం. దసరా కంటే ముందుగానే సింగరేణిలో లాభాల వాటా పంచడం ద్వారా కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని చూడాలనుకున్నాం అని అన్నారు. 2023–24 ఏడాదిలో సింగరేణికి రూ.4,701 కోట్లు లాభం వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సగటున ఒక్కో కార్మికుడికి రూ.1.90లక్షలు బోనస్ వస్తుందన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఒప్పంద ఉద్యోగులకు కూడా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కంటే రూ.20వేలు అదనంగా బోనస్ ప్రకటించామని, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒప్పంద ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాను దసరా బోనస్ గా ప్రకటించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రూ.4,701 కోట్ల రూపాయల్లో రూ.796 కోట్లను సింగరేణి కార్మికులకు పంచుతున్నాం. ఒక్కొక్క సింగరేణి కార్మికుడికి 1 లక్షా 90వేలు బోనస్ ఇస్తున్నాం. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇస్తాం. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం ఇదే మొదటి సారి. గత ఏడాది కంటే 20 వేలు అధికంగా బోనస్ ఇచ్చాం. సింగరేణి లాభాల్లో 33 శాతం వాటాను కార్మికులకు బోనస్ గా అందిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు సైతం తమ వంతు పాత్ర పోషించారని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ప్రభుత్వానికి తలమానికమని, సింగరేణి ఉత్పత్తిని పెంచుతూ ఇతర రాష్ట్రాలకు కూడా బొగ్గు ఎగుమతి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సింగరేణిని విస్తరిస్తూ కొంత పెట్టుబడి పెట్టే నిర్ణయాన్ని కూడా తీసుకున్నామన్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారని.. తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు.

# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు

(మొదటి తరువాయి)

మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకోవైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ ప్రభుత్వం నిర్ణించింది. కోఠీ మహిళా యూనివర్సిటీ పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాల యం, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్‌ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేయాలన్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీ ఏర్పాటు కానుంది. కమిటీ కన్వీనర్‌గా ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తించనుంది. మనోహరా బాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం చేయనున్నారు. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం లభించింది. ములుగు జిల్లా ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు చేసినట్లు వెల్లడించారు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు ఇచ్చారు. ఎస్‌ఎల్బీసీకి సంబంధించిన 4637 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 2027 వరకు ఎస్‌ఎల్బీసీ పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తామన్నారు. ఎస్‌ఎల్బీసీ నుంచి ప్రతీ రోజు 4వేల క్యూసెక్కులు.. సంవత్సరానికి 30 టీఎంసీల నీళ్లు 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. ఎస్‌ఎల్బీసీ పనులు తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండగా పూర్తి కావడం ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుందన్నారు. కాళేశ్వరం మీద లక్ష కోట్లు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు రాలేదు. కానీ ఎస్‌ఎల్బీసీ పనులకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. 24 నెలల్లో పనులు పూర్తి చేసేలా కంపెనీ ప్రతినిధులతో మంత్రులు చర్చించారన్నారు.

## రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

(మొదటి తరువాయి)

వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లిలో వర్షాలు కురుస్తాయని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం పలుచోట్ల ఈదురుగాలులు, మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఇవాళ కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్ సహా పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

## శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ నేను సీఎం చంద్రబాబుతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్–ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా స్పందించారు. ఇది ఏమాత్రం క్షమించరాని నేరమని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో ఈ వ్యవహారంలో మత కోణం ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. బోర్డులో అన్యమతస్తుల కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయిందన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై భాజపా సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నక్వీ స్పందించారు. ఇది ప్రజల విశ్వాసంపై నేరుగా జరిగిన దాడి. వారి నమ్మకాన్ని వమ్ముచేయడమే. పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ఇది. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు.

## ఓటుకు నోటు కేసు...బదిలీ కుదరదు

(మొదటి తరువాయి)

చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. బెయిల్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆయన క్షమాపణలు చెప్పింది విదితమే. ఆ సందర్భంగా ప్రస్తావిస్తూ సుప్రీకోర్ట్ ఇవాళ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని సుప్రీంకోర్ట్ పేర్కొంది. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని ఈ సందర్భంగా హితబోధ చేసింది.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

అధికారాలు హైడ్రాకు ఇవ్వడంపై కేబినెట్ చర్చించునుంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకు హైడ్రాకు సర్వాధికారాలు ఇచ్చేలా కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. హైడ్రాకు ప్రత్యేక పోలీస్ స్టేషన్, అధికారుల కేటాయింపు పై కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హైడ్రా బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే మరికొన్ని అంశాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. ధరణి కమిటీ చేసిన 54 సిఫారసులపైనా చర్చించి, అమలుపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. బీసీ కులగణన పై చర్చ జరుగనుంది. పలు విశ్వవిద్యాలయాలకు కొత్త పేరు పెట్టడంపై కూడా మంత్రిమండలిలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీకి ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయుడు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు.. అలాగే ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేస్తున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని సర్కార్ ఇప్పటికే నిర్ణయించింది. ఈ మూడింటికీ మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. కొత్తగా ఏర్పాటు చేయాలనుకుంటున్న 225 గ్రామ పంచాయతీలు, ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనంపైనా నేటి కేబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ఇటీవలి వరదలు,కేంద్ర సాయం తదితర అంశాలను కూడా చర్చించనున్నారు. ఇకపోతే రెండులక్షలకు పైగా ఉన్న రైతుల రుణాలపైనా ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## కౌలు రైతులను నిండా ముంచారు

(మొదటి తరువాయి)

ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నటుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీ పై ఎన్నికల వేల బీరాలు పలికి ముఖ్యమంత్రి ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని ధ్వజమెత్తారు కేటీఆర్. ఊజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయి. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని కుండా బద్దలు కొట్టాడు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా..? అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పిందేంటి..? చేస్తున్నదేంటి..? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు..? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు..? అధికారంలోకి రాగానే మాటతప్పడమెందుకు..? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ?నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

## లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు

(మొదటి తరువాయి)

ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై దుమారం చెలరేగిన వేళ.. సీఎం చంద్రబాబుకు బండి సంజయ్ లేఖ రాశారు. ఈ వ్యవహారం శ్రీవారి భక్త కోటిని, యావత్ ప్రపంచంలోని హిందుల మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది. తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, అన్యమత ప్రచారం జరుగుతోందని గతంలో ఫిర్యాదులు వచ్చినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. ఎర్రచందనం కొల్లగొడుతూ ఏడు కొండలవాడిని రెండు కొండలకే పరిమితం చేశారని చెప్పినా స్పందించలేదు. జంతువుల కొవ్వును లడ్డూ ప్రసాదంలో వినియోగించారని మీరు చేసిన వ్యాఖ్యలతో కల్తీ నిజమేనని యావత్ హిందూ సమాజం భావిస్తోంది. ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించడం అత్యంత నీచం. దీన్ని హిందూ ధర్మంపై జరిగిన భారీ కుట్రగానే భావిస్తున్నాం. లడ్డూ ప్రాముఖ్యతను తగ్గించేందుకు తితిదేపై కోట్ల మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారు.. క్షమించరాని నేరానికి ఒడిగట్టారని అన్నారు. అన్య మతస్తులకు తితిదే పగ్గాలు అప్పగించడం, ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం వల్లే ఈ దుస్థితి వచ్చింది. ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం లేనిదే ఏళ్ల తరబడి ఈ కల్తీ దందా జరిగే అవకాశం లేదు. సీబీఐతో విచారణ జరిపిస్తేనే సమగ్ర దర్యాప్తు జరిగి వాస్తవాలు నిగ్గు తేలే అవకాశముంది.

# పక్కా ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-4 లక్షల 29 వేల పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనాతో 236 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**
**-కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన**
**-ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి**
**-సన్న రకాల ధాన్యాన్ని గుర్తించి వాటిని కేటాయించిన రైస్ మిల్లులకు తరలింపు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ,డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక,అందుబాటులో ఉన్న మౌళిక వసతులు,తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసంలో ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగా పని చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళికవసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు,తూకం యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని,రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 6 లక్షల 77 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని,ఇందులో 4 లక్షల 29 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని,వీటి కొనుగోలుకు 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంచనా వేసామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను,ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు,వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని,వీటిని కొనుగోలు చేసిన తర్వాత కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు.సన్న రకం ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యతను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.సన్న రకాల ధాన్యం గుర్తింపు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను పెద్ద కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు,విద్యుత్ సరఫరా,లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు దానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని,ధాన్యం నాణ్యత ప్రమాణాలు,మద్దతు ధర మొదలు అంశాలను వివరిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్.సన్యాసయ్య, డి.సి.ఎస్.ఓ.కె. చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి.శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య,జిల్లా రవాణాధికారి వి. వెంకట్ రమణ, లీగల్ మెట్రాలజీ డి.ఎల్.ఎం.ఓ. ఐ. విజయ్ కుమార్, డి.ఎం.ఓ.ఎం.ఏ.అలీం, డి.సి.ఎం.ఎస్. బిజినెస్ మేనేజర్ కె.సందీప్, డి.సి.ఓ. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.డి.ఆసిఫ్ అన్వర్,ఎఫ్.సి.ఐ. మేనేజర్ కె.ఎన్.రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ.మహమ్మద్ నూరుద్దీన్, డి.పి.ఎం. బి.దర్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఖిల్లా సందర్శకులకు, రోప్ వే ఏర్పాటుకు స్థల పరిశీలన

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మ:**
ఖమ్మం ఖిల్లాపై సందర్శకులు, పర్యాటకులు సౌకర్యవంతంగా వెళ్లే విధంగా రోప్ వే ఏర్పాటుకు గాను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యాటక శాఖ,రెవెన్యూ సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం స్థల పరిశీలన చేసారు.ఖమ్మం ఖిల్లా ప్రాంతం పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడంలో భాగంగా జాఫర్ బావి పునరుద్ధరణతో పాటు,పర్యాటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు గాను జాఫర్ ఉద్ దౌల మెట్ల బావి వద్ద,ఖిల్లా మెట్ల వద్ద ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా రోప్ వే ఏర్పాటుకు,పార్కింగ్ ఏర్పాటుకు ఎంత మేరకు స్థలం అవసరం ఉంటుంది,ఏర్పాట్ల నిమిత్తం ఎక్విప్మెంట్ తరలించేందుకు రవాణాపై సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ స్థల పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి,వైజాగ్ రోప్ వే కన్సల్టెంట్ కన్వీనర్ వెంకట్,కన్సల్టెంట్ రామకృష్ణ, అధికారులు,తదితరులు ఉన్నారు.

## ఎల్పిజి గ్యాస్ పై అవగాహన సదస్సు

**-సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో**



**తరంగాలు / పాలకుర్తి**
సెప్టెంబర్ 20, 2024 శుక్రవారం రోజున జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల సిద్ధార్థ విద్యాలయం ఆవరణలో ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ అధ్యక్షతన ఎల్. పి .జి సురక్ష, భద్రత నియమాలు గూర్చి సమావేశం జరిగింది. ఇందులో భాగంగా సిలిండర్ నిల్వ ఉంచు జాగ్రత్తలు, నియమాలు, సూచనలు గురించి వివరించడం జరిగింది. ఈ సమావేశంలో ( ఐ ఓ సి ఎల్ ) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ వరంగల్ -2 రీజియన్ పృధ్వీరాజు, షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు బుర్ర కుమార్ గ్యాస్ వినియోగంపై తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక మహిళలు, పాఠశాల ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## పామాయిల్,పత్తి పంట ను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు లోని తన వ్యవసాయ క్షేత్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు.తన వ్యవసాయ భూమిలో పామాయిల్,పత్తి సాగు చేస్తున్నారు.ఇటీవలే మొక్కలు నాటడం తో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి చుట్టూ తిరిగి పరిశీలించారు.పంటకు వాడాల్సిన ఎరువులు, పురుగు మందుల తో పాటు పంటకు చేపట్టాల్సిన సస్యరక్షణ పై కూలీలకు సూచనలు చేశారు.

## వడ్డెర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా పీట్ల మల్లేష్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ వడ్డెర సంఘం అండ్ వడ్డెర చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం దేవేందర్ నగర్ రావి నారాయణ రెడ్డి నగర్ కు చెందిన పీట్ల మల్లేష్ నివాసంలో ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవ సంఘ కార్యక్రమాలు గురించి వివరించి చెప్పడంతో అనంతరం మల్లేష్ మాట్లాడుతూ... తను కూడా వడ్డెర్ల అభ్యున్నతి కోసం వడ్డెర ఎస్టి సాధన కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్రంలో ఉన్న వడ్డెర ప్రజలతో మమేకమై వడ్డెర కుల అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. తదనంతరం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా పీట్ల మల్లేష్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గిరిశెట్టి రాజు,రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు దండుగుల మహేష్, స్థానిక వడ్డెర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితులకు ఇప్పటికీ నిత్యవసర వస్తువుల పంపిణీ

**-టీడబ్ల్యు పిపిఏ & టిపిఎస్ ఎస్ చిత్రకారుల జేఏసీ ఆధ్వర్యంలో వరద బాధిత చిత్రకారులకు చేయూత**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
ఖమ్మం లో ఆగస్టు 28 నుండి అక్టోబర్ ఏడవ తారీఖు వరకు వచ్చినటువంటి వరదల కారణంగా అనేక కుటుంబాలు పూర్తిస్థాయిలో నష్టపోయారు. నష్టపోయిన కుటుంబాలలో ఖమ్మం పెయింటింగ్ చిత్రకారుల (ఆర్టిస్ట్) కుటుంబాలు అనేకంగా ఉన్నాయి.చిత్రకలనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నటువంటి కళాకారుల బతుకుల్లో కన్నీరే మిగిలింది.ముంపు ద్వారా నష్టపోయిన చిత్రకారుల కుటుంబాలను ఆదుకోవడం కోసం రాష్ట్ర నలమూలల నుంచి చిత్రకారులు మేము సైతం నీకోసం అని కొంత విరాళాలను సేకరించి ప్రతి బాధిత కుటుంబానికి అర క్వింటా బియ్యం,నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు ఆ చిత్రకారుల కుటుంబాలకు అందజేసి చేయూతను అందించారు.ఈ సందర్భంగా చిత్రకళ జేఏసీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భాగస్వామ్యంలో కీలకపాత్రను పోషిస్తున్నటువంటి మా




చిత్రకలను ప్రోత్సహించడంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఇతర వృత్తి కళాకారులను గుర్తించినట్లుగా వారికి కేటాయించిన కార్పొరేషన్ నిధులను ఎలాగైతే చేస్తున్నారో కళనే నమ్ముకుని జీవిస్తున్నటువంటి లక్షలాది కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాయని కావున ఇకనైనా మా కళాకారులను గుర్తించి మాకంటూ ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా సంక్షేమానికి తక్షణమే 1000 కోట్ల బడ్జెట్ను కళాకారులకు నిధులు విడుదల చేసి ఉపాధి కోల్పోతున్న చిత్రకళా కార్మికులకు తక్షణమే పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇండ్లు లేని చిత్రకారులకు స్థలం కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,చిత్రకళా రంగంలో అనేక సేవలందించిన కళాకారులు వయసు మీద పడి పని చేయలేని పరిస్థితిలో ఉన్నారు 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు పెన్షన్ రూపంలో ప్రభుత్వం ఆదుకోవాలని,చిత్ర కళాకారుల కుటుంబాల పిల్లలకు కార్పొరేషన్ స్థాయిలో ఉచిత విద్యను అందించాలని,విద్య హక్కు చట్టం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాయింగ్ టీచర్లను భక్తి చేయాలని,ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చిత్రకారులకు ఉన్న అవకాశాలను ప్రతిదీ గుర్తించి వారికి కల్పించి వారిని ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించని ఎడల మా జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాలు కొనసాగిస్తామని తెలియపరిచారు.ఇట్టి కార్యక్రమంలో చిత్రకళ జేఏసీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్,గాజుల శ్రీరామ్,మీసాల నాగేశ్వరరావు, గంజి వార్ రామకృష్ణ ,దాసరి సీతారాములు,కొత్తూరి మోహన్,మైదం మల్లేష్ , కొమ్ము ప్రకాష్ ,మాడిశెట్టి బాలకృష్ణ ,దాసరి బిక్షం,జంగిలి భరత్,యాదన్ రావు,మానుమల్ల కిరణ్,ఉపేంద్ర చారి, కుటుంబరావు ,కళ్యాణం రవి, శరత్,వీరభద్రం,షఫీ,సాయి,రాయి విష్ణు,ఖమ్మం చిత్ర కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు

## కుత్బుల్లాపూర్ డివిజన్లో "ఈద్ మీలాద్ ఉన్నా నబీ"

**-ముఖ్య అతిథిగా కోలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లో శుక్రవారం "ఈద్ మిలాద్ ఉన్నా నబీ" పండుగ సందర్భంగా అంబేద్కర్ నగర్ మస్జిద్ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మస్జీద్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుగు రాధా కృష్ణ, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజీజ్, సయ్యద్ అన్వర్, షేక్ ఖయూం పాషా, జేసీ పాల్, మసీద్ సద్దార్ మహ్మద్ సలీమ్ సబ్, మగ్దూమ్ సబ్, సమద్, ఘనీ పాషా, ఇర్ఫాన్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లం నాగేశ్వరావు పుట్టినరోజు సందర్భంగా పుస్తకాల పంపిణీ

**-పిడిఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బలిశెట్టి వెంకటేష్**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు జన్మదిన పురస్కరించుకొని పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బనిశెట్టి వెంకటేష్ కేసముద్రం మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్,ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం 40 విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్లు,పెన్నులు,పెన్సిల్,నోట్ బుక్స్,స్వీట్స్ పంపిణీ చేశారు.అల్లం నాగేశ్వరావు జన్మదినం పురస్కరించుకొని స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నిర్వాహకులు వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం చదువులో ఉన్నత శ్రేణిలో ఎదగాలని రేపటి మీ ఎదుగుదలకు ఉన్నత స్థితికి నేటి ఈ చదివే పునాదిగా ఉంటుందని అన్నారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులకు,సమాజానికి గౌరవము కీర్తిని తీసుకురావాలని అందుకు ఈ సమయంలో మంచిగా చదువుకోవాలని చెడు అలవాట్లకు సెల్ ఫోన్ (మొబైల్) ను అవసరానికి మాత్రమే వాడాలని కోరారు.అలాగే సేవా దృక్పదాన్ని చిన్ననాటి నుండే అలవాటు చేసుకోవాలని సూచించారు.అలాగే విద్యార్థుల సమక్షంలో అల్లం నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్, భూలోక రెడ్డి, మేడి ఉపేందర్, చిరుత వెంకటేశ్వర్లు, బాల్నెదూడయ్య మాంకాల సారయ్య, మన్నెం శ్రీహరి,పుల్లెంల శ్రీధర్, దేవరాజ్, ఉపాధ్యాయులు ఎంరాజన్న,ఎం. శ్రీనివాస్,ఎస్. రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగలు హల్ చల్, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ప్రజలకు కల్లూరు ఏస్ఐ ఏస్ కె.షాకీర్ హెచ్చరిక**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కల్లూరు మండల ప్రజలకు ఏస్ ఐ ఎస్ కె.షాకీర్ హెచ్చరికలు జారీ చేశారు.ఆకతాయిలు,గంజాయి బ్యాచ్,ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు గొలుసులను దొంగలించే ముఠా కల్లూరుకు వచ్చిందనే సమాచారం మేరకు ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలలు, వివిధ రకాల ఉద్యోగాలకు వెళు న్న మహిళలు,పనులకు వెళుతున్న మహిళలపై తమ మెడలో ఉన్న బంగారాన్ని దొంగతనం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నారు.కనుక ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మీకు తెలియజేయదమైంది. ఎవరైనా అనుమానంగా కనిపించిన,మీకు అపరిచితులు అని అనుమానం వచ్చిన యెడల వెంటనే పోలీస్ శాఖ వారికి తెలియపరచవలసిందిగా కోరుచున్నాము. మీ ఫోన్ నెంబర్లు గోప్యంగా ఉంచటానికి సిద్ధంగా ఉన్నామనీ ఏస్ ఐ వెల్లడించారు.

## సచ్ఛత హీ సేవ-2024 పక్షోత్సవాలలో4వ రోజు డ్రైడే - ఫ్రైడే



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజున స్వచ్ఛతహీ సేవ-2024లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 02 వరకు గ్రామాల్లో మరియు పట్టణాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండటానికి ప్రత్యేక కార్యక్రమానికి స్వీకారం చుట్టింది అందులో భాగంగా 4వ రోజున డ్రైడే - ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల్లో, ఇండ్లలో నీరు నిల్వ ఉన్నచోట దోమలు నివాసం ఉండటంవల్ల గ్రామస్తులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది అని నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలి అని గ్రామస్తులకు డ్రైడే ఫ్రైడే సందర్భంగా నీల్వ ఉన్న పాత్రలలోని నీటిని తొలగించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి మేడీ స్వామి, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, ఐకేపీ వివోఏ ఎన్ సరిత, ఆశాకార్యకర్త ఆర్ రజిత, అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి గౌడ్, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ, బట్టు బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మా భూములు మాకే కావాలి






**-మా తాత ముత్తాతల భూములపై కోర్టును ఆశ్రయించనున్న ఆదివాసీ బిడ్డలు**
**-ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న సింగరేణి యాజమాన్యం**
**-భూములేమో ఆదివాసీలవి ఉద్యోగలేమో గిరిజననేతరులకు**
**-ఇండ్లు భూములు వదులుకొని రోడ్డున పడుతున్న ఆదివాసీలు**
**-ఆదివాసీ జాతిని నిర్వీర్యం చెయ్యడమే సింగరేణి ఎజెండానా**

**పినపాక/తరంగాలు**
సింగరేణి అభివృద్ధిలో ముందుండేది ఆదివాసీలే అని చెప్పాలి. ఎందుకంటే ప్రతి అభివృద్ధి కి సంబంధించి ఆదివాసీలు తరతరాల కు జీవనాధారమైనటువంటి విలువైన భూములను సింగరేణికి ఇవ్వడం జరిగింది. ఇప్పటికి ఇస్తూనే. ఉన్నారు. సింగరేణి కి భూములు ఇస్తే నా బిడ్డలకు ఉద్యోగము వస్తుందని, నా కొడుకు ఒక ప్రయోజకుడు అవుతాడని ఎంతో ఆశలతో సింగరేణి అభివృద్ధి కి కట్టుబడి, ఉన్న ఇండ్లతో సహా, భూములను ఖాళీ చేసి పిల్లజల్లాతో ఊర్లను వదిలి మరీ సింగరేణి కి సహకరిస్తున్నాము. అయినా మా ఆదివాసుల బ్రతుకులు మాత్రం మారడం లేదు. తాత ముత్తాతల భూములను తీసుకొని, నేడు సింగరేణి సిరులపంటగా అభివృద్ధి చెందిందని చెప్పుకోవడమే తప్ప, నాడు ఆ మా భూములను తీసుకునే ముందు ఏదైతే ఒప్పందాలు చేసి, ఇచ్చిన హామీలు ఉన్నాయో, వాటి ప్రకారంగా.. మా ఆదివాసుల జీవితాల్లో వెలుగులు వేదజిమ్ముతారని భావించారు. కానీ నేటికీ రోడ్లల్లో.. వీధుల్లో.. వసల వచ్చిన గిరిజననేతరుల క్రింద బానిస బ్రతుకుల్లో జీవిస్తున్నారు. కనీసం స్వతంత్ర వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికి, ఇప్పటికీ వెనుకబాటుతనం. నాటి ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భూములను తీసుకొని, ప్రభావిత గ్రామాల సైతం బిచ్చగాళ్లను చేసింది సింగరేణి. నేటికీ పలు గ్రామాలు.. గూడాలు.. గూడెంలో యువతరం యొక్క తలరాతలు మారలేదు అంటే.. దానికి కారణం ముమ్మాటికీ సింగరేణి నే అని చెప్పడంలో అతిశయోక్తి లేదని మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు విమర్శించారు.

**-ఏజెన్సీ అలవెన్స్ ఎందుకు ఇవ్వాలి.!**
అడవుల్లో.. వాగులో.. వంకల్లో.. వన్యప్రాణుల మధ్య జీవనం సాగిస్తూ.. దుంపలు, వేర్లు, ఆకులు తింటూ బ్రతికే మా ఆదివాసీలు. నాగరిక సమాజానికి దూరంగా బ్రతుకుతుండేవారము. అలాంటి మా ఆదివాసులను కార్పోరేట్ పేర్లతో. పలు సంస్థల పేర్లతో. ప్రభుత్వానికి ప్రజలకు ఏజెంట్లు గా పని చేస్తున్న అధికారులు కూడా కంపెనీల తో చేతులు కలిపి ఆదివాసులను తీరని అన్యాయం చేస్తున్నారు.ఏజెన్సీ గ్రామాలను పలు అభివృద్ధి బాటలో ముందుకు సాగుతూ.. ఆదివాసీల ప్రజల జీవన శైలిని మారుస్తూ.. ఆదివాసీలకు అండగా నిలిచి, వారికి ఏమి కావాలో ఏమి అవసరమో. ప్రజా అభిప్రాయం మేరకు పెస గ్రామ సభలు నిర్వహించి, ప్రజల ఆమోదాన్ని ప్రభుత్వానికి తెలియచెయ్యాల్సి ఉంటుంది. ఏజెన్సీ అలవెన్స్ తీసుకుంటున్న ప్రతి ఒక్క అధికారి కూడా ప్రజల పక్షాన నిలబడాలి. కానీ ప్రస్తుతం ఆదివాసీల భూములను ఎలా ఇప్పించాలి, ఆదివాసీలను గ్రామాల నుండి ఎలా ఖాళీచేపించాలి, అసలు ప్రజల తరపున తీర్మానాలు చేపించాల్సిన అధికారులు, ప్రతి ఒక్క ఒప్పందానికి సపోటర్స్ గా లేకుండా.. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, ఏ విధంగా అధికారుల వైపు మలుచుకోవాలి అనే దిశగా వ్యవహరించడం చాలా బాధాకరం. ఏజెన్సీ అంటేనే.. ఆదివాసీలు నివసించే ప్రాంతం. ఆ ఆదివాసీలకే వ్యతిరేకంగా పని చేస్తున్న ప్రభుత్వ అధికారులకు ఏజెన్సీ అలవెన్స్ ఎందుకు ఇవ్వాలి. మాపై పెత్తనం చేసేందుకు. మా పై కేసులు పెట్టేందుకు. మా ఆదివాసీ గూడాలను తరిమెందుకు మా బిడ్డల భవిష్యత్తుకు ఒక ప్రశ్నఅర్థకం గా తయారై మా జీవితాలు విచ్ఛిన్నం అవుతుంటే, వీరికి స్పెషల్ ఏజెన్సీ అలవెన్స్ ఇవ్వాలా.. అసలు ఎందుకు ఏజెన్సీ అలవెన్స్ ఇవ్వాలో అధికారులు చెప్పాలి.

**-ప్యాకేజీల కోసం మా పిల్లల జీవితాలను తాకట్టుపెట్టలేము..**
సింగరేణికి మాత్రం ఆదివాసీల భూములు. ఆదివాసీల వనరులు. ఆదివాసీల ఖనిజసంపదా. ఆదివాసీల అస్థిత్వం సహా అన్నీ కావాలి. కానీ ఆదివాసీలు మాత్రం సింగరేణికి వద్దా.? 1997 సమత జడ్జి మెంట్ అయినటువంటి సుప్రీంకోర్టు ఆర్డర్ ను అమలు చేయకుండా, కనీసం స్థానిక ఆదివాసీలకు ఫ్రీయార్టీ ఇవ్వకుండా వలస వాదులైన గిరిననేతరులకు ఉద్యోగాలు ఇవ్వడం, ఉద్యోగావకాశాలు కల్పించడం వెనుకాల ఉన్న సింగరేణి అధికారుల ఆంతర్యం ఏమిటో. వారు చెప్పాలి. గిరిజననేతరులపై ఉన్న ప్రేమ గిరిజనులపై లేకపాయే.. కనీసం ఒక తాత్కాలిక ఉద్యోగాలకు కూడా పూర్తి స్థాయిలో ఆదివాసీలు నోచుకోలేని దుస్థితి నెలకొంది. కాబట్టి మాకు మా ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై కోర్టును ఆశ్రయించి మా భూములు మాకు అప్పజెప్పామని మా ఆవేదనలను తెలియజేస్తాము. అంతే కాకుండా మాకు మా పిల్లల భవిష్యత్తును, ప్యాకేజీల కోసమో. డబ్బు కోసమో తాకట్టుపెట్టలేము. ఇంటికొక ఉద్యోగ, ఉపాధి ఖచ్చితంగా ఇస్తానంటేనే.. మా భూములు ఇవ్వడానికి సిద్ధపడతమే తప్ప అధికారులు చెప్పే కల్లబొల్లి మాటలకు మా ఆదివాసీల భూములు ఇవ్వము. బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తే చట్టం తనపని తాను చేసుకుంటూ..పోతుంది. చట్టం ముందు అందరూ సమానులే.. అని ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సేన వజ్జ జ్యోతి బసు (రాష్ట్ర నాయకులు), మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు సోడె రవికుమార్ దొర, పూనెం నాగరాజు దొర, పూనెం రమేష్ దొర, గనిబోయిన ముత్తయ్య, ఇర్ప రవి కుమార్ దొర పాల్గొన్నారు.

## దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని సంతకాల సేకరణ

**-సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ దేశంలో మహిళలు,పిల్లలపై పెరుగుతున్న ఘోరమైన హింస సమాజంలో మరియు పని ప్రదేశాలలో మహిళలపై కొనసాగుతున్న వివక్షను చూసి భారతదేశంలోని పురుషులు మహిళలతో సహా యావత్ కార్మిక వర్గం బయందోళన చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలపై అన్ని రకాల వివక్ష,హింసను అంతం చేయడానికి మరియు పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సిఐటియు తరపున కేంద్ర,ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.గత కొద్ది రోజుల క్రితం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్కతా నగరంలోని ఆర్జీ కారు ప్రభుత్వ వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టర్ పై ఇటు వల జరిగిన దారుణమైన అత్యాచారం మరియు హత్య ఘటనలు,మహారాష్ట్రలోని బదిలాపూర్ తానేలో నాలుగేళ్ల చిన్నారులపై అత్యాచారం,యూపీలో నర్సు పై అత్యాచారం మరియు హత్య,అస్సాంలో అమ్మాయిలపై సామూహిక అత్యాచారం,ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్ లో బస్సులో జరిగిన మరొక సంఘటన ఇలా రోజురోజుకు దేశంలో మహిళలపై పెట్రేగిపోతున్న అత్యాచారాలను తక్షణమే అరికట్టాలని అన్నారు.చట్టపరమైన మరియు పరిపాలన వ్యవస్థలు ని లోపాలను ఎత్తిచూపుతున్నాయి అత్రాస్,కదువ,ఉన్నావ్ మొదలైన ప్రాంతాల్లో జరిగిన అత్యాచారాల సంఘటనను పరిశీలిస్తే ఈ కేసులలో రాష్ట్రాల పరిపాలన మరియు పాలకవర్గ పార్టీలు అగ్రవర్ణ సంపన్నులైన నేరస్తులకు బహిరంగంగానే మద్దతు ఇస్తున్నాయని అర్థమవుతుందని ఆరోపించారు.దేశంలో పార్టీలకు అతీతంగా మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన,అత్యాచారాలకు పాల్పడ్డ,హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,అలాగే కఠినమైన చట్టాలను తేవాలని ఇలాంటి సంఘటనలు పునరుత్వం కాకుండా చూడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సోమారపు ఎల్లయ్య మరియు వివిధ గ్రామాల మహిళలు,వివో ఏలు పాల్గొన్నారు.

## కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ తరుపున మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో తేదీ: 19/09/2024 గురువారం రోజున 10 గంటలకు మాజీ ఉప సర్పంచ్ సుగురి సోమన్న అనారోగ్య కారణంగ ఆకస్మికంగా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 10,000/-ల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలి సభ్యులు నర్సిరెడ్డి ని కలిసిన టీ జే యూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డిని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి జర్నలిస్టుల సమస్యలను వారి దృష్టికి తీసుకపోవడం జరిగిందని అన్నారు . రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై మీరు దృష్టి పెట్టాలని కోరానని అన్నారు . మీ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని శాసన మండలిలో కూడా మీ కోసం మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# రాష్ట్ర చైతన్య సభ పోస్టర్ ఆవిష్కరించిన షాబీర్ పాష

**-దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**

**-చేయి చేయి కలుపుదాం దళిత జర్నలిస్టులం ఏకమైదం**



**పినపాక/తరంగాలు**
తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ సెప్టెంబర్ 27 శుక్రవారం రవీంద్ర భారతిలో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర చైతన్య సభ పోస్టర్ ఆవిష్కరణ చేసిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రతి ఒక్కరి కి అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని దళిత జర్నలిస్టులకు అభయస్థం పథకం కింద 12 లక్షలు ఇవ్వాలని ప్రతి జిల్లాకు అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని పత్రిక నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని ప్రతి దళిత జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేషన్ పదవులు కేటాయించాలని దళిత జర్నలిస్టులు అకాల మరణం చెందితే పది లక్షల ఎక్స్గ్రేషన్ కల్పించాలని ప్రతి దళిత జర్నలిస్టులపై ఎలాంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించాలని దళిత జర్నలిస్టులకు నిరుద్యోగ భృతి 5000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైతన్య సభ రవీంద్ర భారతిలో సెప్టెంబర్ 27వ తారీకు శుక్రవారం రోజు నిర్వహించడం జరుగుతుందని మన హక్కులను సాధించుట కొరకు ప్రతి ఒక్క దళిత జర్నలిస్టు వేలాదిగా తరలి రావాలని ఈ చైతన్య సభకు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నా జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ తెలియజేసినారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ జనరల్ సెక్రటరీ వినోద్ బాబు గౌరవ అధ్యక్షులు కూరపాటి రవీందర్ చుంచుపల్లి మండల అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం సిపిఎం గ్రామ శాఖ 6వ మహాసభ

**-రెండోసారి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా తుమ్మల సత్యనారాయణ రెడ్డి**

**-కమ్యూనిస్టులే ఈ దేశానికి దిక్సూచి సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజునగ్రామ శాఖ 6వ మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం హాజరైనారు. దేశ రాజకీయాల గురించి క్లుప్తంగా వివరించారు. కమ్యూనిస్టుల యొక్క గొప్పతనం విశిష్టత వారు చేసిన త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ప్రస్తుత రాజకీయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని వేముల బిక్షం అన్నారు. గ్రామంలో భవిష్యత్తులో పార్టీ , ప్రజా సంఘాల నిర్మాణం కోసం తమ వంతు బాధ్యతగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రచ్చ గోవర్ధన్ నోముల నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## సుగురు సోమయ్య భౌతికాయానికి నివాళులు అర్పించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపాడు గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ సుగురు సోమయ్య నిన్న సాయంత్రం గుండెపోటుతో మరణించారు. మృతుని భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అలాగే వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, పంజాల వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ గ్రామశాఖ అధ్యక్షులు కాలే మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సుంకరి పర్శరాములు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య,కొత్తపల్లి పెట్టయ్య, నరసయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, కుసుమని సత్యనారాయణ్, మాజీ వార్డ్ నెంబర్లు వడ్డబోయిన సుధాకర్, గజ్జలి పరశురాము, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా గొడిశాల వెంకన్న





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
తాళ్ళపూసపల్లి గ్రామంలో నిర్వహించిన సిపిఎం శాఖ మహాసభలను మార్తినేని పాపారావు జెండా ఆవిస్కరించి ప్రారంభించారు. మాద శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభలకు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్, కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర లో బీజేపీ ప్రభుత్వం దేశంలో మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను, అరికట్టడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అమ్మడం వల్ల నిరుద్యోగం పెరుగుతుందన్నారు. మణిపూర్ లో మారణ హోమం ఆపడంలేదు. ప్రజలలో కులం, మతం, ప్రాంత, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవరిస్తుందన్నారు. రాష్ట్రం లో ఆరు గ్యారంటీలను అధికారం లోకి వచ్చిన 100రోజుల్లో అమలు చేస్తామంటే, ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీకీ, అధికారం ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు, ఇండ్లు, కట్టించాలని, మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేనియెడల రాబోవు కాలంలో పార్టీ శ్రేణులు, ప్రజలను సమీకరించి ఆందోళన, పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నూతన శాఖ కార్యదర్శిగా గొడిశాల వెంకన్న, సహాయ కార్యదర్శిగా మాద శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో తులసిమొగ్గ శేఖర్, మేకల మురళి, మండల నాగమ్మ, గొడిశాల రమ, నాగుల కాంతమ్మ, బత్తుల.చినవెంకటయ్య, జన్పాటి జ్యోతి, దొంతరబోయిన సరిత, గుండెల శారద, పొన్నాల జ్యోతి, మల్లెల సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు స్కూల్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అకేరు వాగులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**-అద్వైత్ కుమార్ సింగ్**



**తరంగాలు న్యూస్- మహబూబాబాద్**
మహబూబాబాద్ మండలం పర్వతగిరి హై స్కూల్, చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, చిన్నగూడూరు -ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపేడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని, మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్,వార్డెన్లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని,ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక ఆహారం లోపం కలిగిన సామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లితొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, మరిపెడ మున్సిపల్ కమిషనర్ జి. వెంకటస్వామి, కెజీవిభి ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవి నాయక్,లిసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## కొనసాగుతున్న పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వరద సహాయం



**తరంగాలు/ పాలేరు ఆర్సీ:-**
ఈ రోజు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండల కేంద్రము లో గల శ్రీరామ్ నగర్,ఏదులపురం లో బట్టలు,దుప్పట్లు మరియు ఆర్థిక సహాయం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్,పాలేరు నియోజకవర్గ నాయకులు ధరావత్.నరేష్ నాయక్ , రూరల్ మండల నాయకులు వేంప టీ.రవి,ఎన్.పీ చారి,శేష్ రెడ్డి ,భుజంగ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు

**-హర్షం వ్యక్తం చేసిన రైతులు**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల వల్ల విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిని విద్యుత్ సరఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ట్రాన్స్కో ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ మేరకు కేసముద్రం మండలంలో మూడు చోట్ల దెబ్బతిన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. మరో మూడు చోట్ల శనివారం ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కారం చూపిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇందిరాపార్క్ ధర్నా ను విజయవంతం చేయండి.

**-హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పర్వత కోటేష్**

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
సెప్టెంబర్ 30న హైదరాబాదులో జరుగు మహాధర్నాల జయప్రదం చేయాలని కేసముద్రం మార్కెట్ యార్డులో హమాలీ యూనియన్ జిల్లా నాయకులు సకినాల ఐలయ్య అధ్యక్షతన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పర్వత కోటేష్ తెలంగాణ హమాలియన్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకన్నలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూకార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను,3 నేర చట్టాల సవరణలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,తదితర సమస్యల పరిష్కారంకై 2024 సెప్టెంబర్ 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి



జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ క్రింది డిమాండ్స్ ను ప్రభుత్వాలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

**-డిమాండ్స్**
1)కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దుచేయాలి. 2)పౌరుల స్వేచ్ఛను, ప్రశ్నించే గొంతులను,సంస్థలను, ఉద్యమాలను అణిచివేసే మూడు క్రిమినల్ చట్టాల సవరణలను రద్దు చేయాలి. 3)కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి. 4)హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. 5)హమాలీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. 6)హమాలీలకు చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాలు అమలు చేయాలి. 7)మార్కెట్ హమాలీ లకు లైసెన్సులు ఇవ్వాలి. 8)50 సంవత్సరాల వయసు దాటిన హమాలీలకు నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. 9)హమాలీలకు పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. 10)ఇల్లు లేని హమాలీలకు పక్కా గృహాలు మంజూరు చేయాలి.ఈ కార్యక్రమంలో హమాల్ యూనియన్ జిల్లా నాయకులు సకినాలు ఐలయ్య,తరాల వెంకన్న, రమేష్,శ్రీనివాస్ రెడ్డి,సంజీవ,పీర్నాకి శ్రీను,దూడపాక కృష్ణ,జాటోత్ మంజుల,సజ్జనపు సరస్వతి,పిన్నోజు విజయ,రుక్కమ్మ, లక్ష్మీ,కవిత,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం అంగన్వాడి సెక్టార్లో పోషణ మాసం కార్యక్రమం






**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
ఈరోజు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేసముద్రం అంగన్వాడి సెక్టార్ పరిధిలో సామాజిక వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం,అన్న ప్రసన్న,పుట్టినరోజు వేడుకలు మరియు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శిరీష మెడికల్ ఆఫీసర్ నంబి కిషోర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,హెల్త్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్లు,ఆయాలు గర్భిణీ స్త్రీలు,బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
15.9.2024 న సాయంత్రం సమయంలో కోరుకొండపల్లి గ్రామానికి చెందిన మంకాల రాము తండ్రి.కిష్టయ్య, వయస్సు 21 కూలి అను వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆవరగా తిరుగుతూ త్రాగుడుకు బానిస అయి అదే మత్తులో ఎలుకల మందు త్రాగగా గవర్నమెంట్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా,చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు.అట్టి విషయంలో తండ్రి ఇచ్చినపిర్యాదు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

## కేసముద్రం పిఆర్టియు మండల శాఖ ఏకగ్రీవ ఎన్నిక





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కేసముద్రం మండల శాఖ అధ్యక్షునిగా గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బీరం జనార్ధన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా బండారు హరికృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఓరుగంటి పద్మశ్రీ కార్యదర్శులుగా కర్పూరపు సురేష్ మరియు కన్నోజు అరుణ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా కళ్లెం వెంకటరెడ్డి మరియు రాచకొండ ఉపేందర్ వ్యవహరించడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రీ నారాయణ మాట్లాడుతూ మిగిలిపోయిన పి జి హెచ్ ఎం లను కూడా త్వరలో నింపే విధంగా పిఆర్టియు కృషి చేస్తుందని మండలంలోని ప్రతి సభ్యుడు టిఆర్టియు చేసే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించే దిశగా పిఆర్టియు ప్రయత్నం చేస్తుందని 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేసే విధంగా పి ఆర్ టి యు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇనుగుర్తి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూరం భాస్కర్ రెడ్డి పెరుమాండ్ల రమేష్ గౌడ్ మండల నోడల్ ఆఫీసర్ కొత్త జగన్మోహన్ రెడ్డి కాలేరు యాదగిరి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్నా హరినాథ్, పత్తి వీరస్వామి, కళ్లెం వెం వీరభద్రయ్య ,రమేష్ రెడ్డి, గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి, మరియు మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరైనారు.

## పాలేరు ఎన్ఎస్పి కాలువ పనులను పర్యవేక్షిస్తున్న

**-కుసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐ, ఎస్సై**



**తరంగాలు/పాలేరు ఆర్సీ:**
కూసుమంచి మండలం హట్యతండా సమీపంలో పాలేరు ఎన్ఎస్పీ కాలువకు ముమ్మరంగా మరమత్తు పనులు పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో కాలువ గండికి మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించిన రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిపనులను పర్యవేక్షిస్తున్న కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, కూసుమంచి సీఐ, ఎస్ఐ,ఈ రోజు సాయంత్రం నాటికి మరమ్మత్తు పనులు పూర్తి చేసే అవకాశంపనుల్లో మరింత వేగం పెంచిన అధికారులు.

## గుండాల మండల కేంద్రంలో తాగునీటి సమస్యను పరిష్కరించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో తాగునీటి సమస్యను పరిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. గుండాల మండలంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో రెండు బోర్లకు మరమ్మతులు చేయించారు.మరో నూతన బోరు వేయగా నీళ్లు ఎక్కువగా రావటంతో అక్కడి నాయకులు,ప్రజలు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొబ్బరికాయ కొట్టి నీటిని విడుదల చేశారు.

## ఎస్సీ బాలికల హాస్టల్ విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ నుంచి 60 పరుపులు అందచేత



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని షెడ్యూల్డ్ కులముల బాలికల వసతి గృహం నందు స్కూల్ పిల్లలు నిద్రపోవడానికి ఇబ్బంది కలుగుతుందన్న విషయాన్ని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించిన ఐలయ్య వారికి బీర్ల ఫౌండేషన్ తరపున 60 పరుపులను ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై స్కూల్ పిల్లలు హర్షం వ్యక్తం చేస్తూ బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, హాస్టల్ వార్డెన్ ఆర్ శైలజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎస్ విజయ కుమార్, కట్టె గుమ్మల సాగర్ రెడ్డి, ఎగ్గిడి శ్రీశైలం, కందగట్ల నరేందర్, వల్లెపు ఉప్పలయ్య, పోరల్ల సతీష్,మల్లెల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, జట్ట సిద్ధులు, జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, కొన్నె మల్లేష్, ఆలేటి పాండు , వల్లపు కుమార్, దండుగుల యాదగిరి,శ్రీను,రవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రేపటి నుంచి గాంధీ భవన్ లో జిల్లాల వారీగా కాంగ్రెస్ సమావేశాలు.



**హైదరాబాద్ ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి జిల్లాల వారిగా గాంధీ భవన్ లో ముఖ్య నాయకులతో సమావేశం కానున్నారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఇన్ఛార్జి దీప్ దాస్ మున్షీ. జిల్లాల వారీగా సమావేశం లో డీసీసీ అధ్యక్షులు, , మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పాల్గొంటారు. ఇటీవల రాజకీయ పరిమాణాలు రైతు భరోసా, రుణమాఫీ,నామినేటెడ్ పోస్టుల భర్తీ, అమలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించ నున్నట్లు తెలుస్తుంది..రేపు ఉదయం 11 గంటల కు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వరంగల్ జిల్లా, మధ్యాహ్నం రెండు గంటల నుంచి 4 గంటల వరకు కరీంనగర్ జిల్లా, 4 గంటల నుంచి 6 గంటల వరకు నిజామాబాద్ జిల్లా సమావే శాలు జరగనున్నాయి..

## కళ్యాణ లక్ష్మి,గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిగుట్టలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి బొమ్మలరామారం యాదగిరిగుట్ట రాజాపేట మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కళ్యాణ లక్ష్మి చెక్కులను, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు అందించే 500లకే గ్యాస్ సబ్సిడీ పత్రాలను పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని(1)బొమ్మలరామారం మండలంలో 17 చెక్కులను, (2)తుర్కపల్లి మండలంలో 28 చెక్కులను,(3)రాజపేట మండలంలో 29 చెక్కులను,(4)యాదగిరిగుట్ట మండలంలో 34 చెక్కులను. అందజేసారు.మొత్తంగాను 108 చెక్కులను అందజేశారు.

## ఎస్ జి ఎఫ్ ఆటల విజయోత్సవంలో బహుమతుల ప్రదానం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మండలంలో గురువారం, శుక్రవారం జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ ఆటలలో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. వారి వెంట ఎంఈఓ బాలాజీ, స్థానిక కౌన్సిలర్ రవి నాయక్, బహుమతుల దాత నవీన్ హాజరు అయ్యారు.ప్రధాన, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమం అనంతరం నూకల వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ, కౌన్సిలర్ రవి, బహుమతుల దాత గుడిపాటి నవీన్ ని సన్మానించడం జరిగింది.ఈ వేడుకలో పి ఈ టి లు, పిడి లు, ట్రస్మ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## హరీష్ రావు మాటలు ఖండిస్తున్నాం

**-కాంగ్రెస్ నాయకులు అంబాల కుమార్**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ అధిష్టానానికి ఆయన లేఖ రాయడం ఆయన దిగదారుడు స్థానానికి నిదర్శనమని 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల కుమార్ విమర్శించారు. కెసిఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్నారని కాంగ్రెస్ అధిష్టానం విఫలమైందంటూ నీతులు మాట్లాడుతున్న హరీష్ రావు మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన హరీష్ రావు మాటలు నీటి మూటలే అయ్యాయని అన్నారు. ప్రజాదారణ కోల్పోయి సీఎం రేవంత్ రెడ్డి పై హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు చేస్తే రైతులే తిరగబడతారని 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అంబాల కుమార్ హెచ్చరించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలి

**-ఇండ్ల స్థలాలను గుర్తించాలి**
**-టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సభ్యులు విజయ్ కుమార్**



**తరంగాలు/సంగెం**
జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేయడానికి ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాల పరిమితి కిందటి జూన్ వరకు పూర్తి కాగా ఐఅండ్ పీఆర్ అధికారులు ఈ నెల 30 నాటికి రెనివల్ చేశారన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను జారీ చేసే ప్రక్రియ ఇప్పటికే మొదలెట్టాల్సి ఉందన్నారు. కొన్నేండ్లగా వివిధ పత్రికలు, చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టులు అక్రెడిటేషన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ నెల చివరి నాటికే కాల పరిమితి ముగుస్తున్నందున వెంటనే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చోరువ చూపి కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర, జిల్లా అక్రెడిటేషన్ కమిటీల సమావేశాలు నిర్వహించి అభిప్రాయాల మేరకు ప్రక్రియ ప్రారంభించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రాల జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జర్నలిస్టుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడాన్ని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వెంటనే స్థల సేకరణ చేయడానికి రెవిన్యూ శాఖ అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీచేయాలన్నారు. వరంగల్ నగరం దేశాయిపేట ప్రాంతంలో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలన్నారు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపాలని కోరారు. ఈ డిమాండ్ లో సాధనకై త్వరలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఇన్చార్జి మంత్రి , జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు , జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యసాధనలో జర్నలిస్టులు ఐక్యంగా కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొట్ల స్వామి దాస్, ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, బోనాల సాంబయ్య, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో మహిళ మృతి

**-ఆసుపత్రి నిర్లక్ష్యంపై బంధువుల ఆందోళన**






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ట్యాంక్ తండాకు చెందిన మౌనిక (28) చికిత్స పొందుతూ మృతిచెందింది. నాలుగు రోజుల క్రితం మౌనిక డెలివరీ కోసం శిరీష ఆసుపత్రికి రాగా, ఆపరేషన్ కోసం మత్తు ఇంజక్షన్ ఇచ్చినప్పుడు రక్తపోటు (బీపీ) అధికమై అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు సమాచారం. శిరీష ఆసుపత్రి యాజమాన్యం మెరుగైన వైద్యం కోసం మౌనికను అపోలో ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మౌనిక మృతిచెందింది. ఈ ఘటనపై బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టి, డాక్టర్ నిర్లక్ష్యమే మృతికి కారణమని ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రులు రోగులను సరైన సమయంలో పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా, మూడు నాలుగు రోజులు ఇక్కడే ఉంచుకొని డబ్బులు పిండుకోవడం, పరిస్థితి సీరియస్ అయిన తర్వాత మాత్రమే హైదరాబాద్ లేదా ఇతర పెద్ద ఆసుపత్రులకు తీసుకెళ్లమని చెప్పడం అనేకసార్లు జరుగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. మౌనిక విషయంలోనూ ఇదే జరిగిందని, డాక్టరుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన తర్వాతే ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయన్న ప్రజల ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని నియంత్రించారు. మరింత సమాచారం కోసం విచారణ కొనసాగుతోంది.

## హరీష్ రావు మాటలు ఖండిస్తున్నాం

**-కాంగ్రెస్ నాయకులు అంబాల కుమార్**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ అధిష్టానానికి ఆయన లేఖ రాయడం ఆయన దిగదారుడు స్థానానికి నిదర్శనమని 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల కుమార్ విమర్శించారు. కెసిఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్నారని కాంగ్రెస్ అధిష్టానం విఫలమైందంటూ నీతులు మాట్లాడుతున్న హరీష్ రావు మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు మాటలు నీటి మూటలే అయ్యాయని అన్నారు. ప్రజాదారణ కోల్పోయి సీఎం రేవంత్ రెడ్డి పై హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు చేస్తే రైతులే తిరగబడతారని 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అంబాల కుమార్ హెచ్చరించారు.

## అవిరెండ్ల లక్ష్మమ్మ దశదినకర్మకు... కాంగ్రెస్ నేత కొండ భాస్కర్ ఆర్థిక సహాయం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
కంప సాగర్ గ్రామానికి చెందిన అవి రెండ్ల లక్ష్మమ్మ భర్త బాలయ్య అనారోగ్య కారణాల వలన మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు కొండ భాస్కర్ వెంటనే స్పందించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా, కొండభాస్కర్ 50 కేజీల బియ్యం మరియు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మేదర్ సైదులు, బందారపు యాదగిరి, అవిరెండ్ల సోమయ్య, అవిరెండ్ల సైదులు, అవిరెండ్ల జానయ్య, అవిరెండ్ల నాగరాజు, మేదరి రవి తదితరులు పాల్గొని, లక్ష్మమ్మ గారి కుటుంబానికి తమ సంతాపాన్ని తెలియజేశారు.


## హట్యతండా గ్రామానికి చెందిన బదావత్ తులసమ్మ పాముకాటుకు మృతి



**తరంగాలు /పాలేరు ఆర్సీ:-**
కూసు మంచి మల్లాయిగూడెం పంచాయతీ హట్యతండా కు చెందిన మాజీ ఎంపీటీసీ బాదావత్ వీరన్న తల్లి బాదావత్ తులసమ్మ పాము కాటుకు మృతి పత్తి చేనులో పనిచేస్తుండగా పాము కాటు వేయడంతో ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు.మార్గమధ్యలో మృతి చెందిన తులసమ్మ ఖమ్మం ఆసుపత్రి దగ్గర కుటుంబ సభ్యులు మృత దేహం వద్ద రోధిస్తున్న తిరు పలువురుని కంటతడి పెట్టించింది

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

**-భూమ రాజేందర్. సోషల్ ఫోరం ఆద్వర్యం లో సన్మానం**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
బుధరావుపేట జెడ్పి స్కూలో జరిగిన నర్సంపేట నియోజకవర్గ. ఖనపురం మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ లో, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భూమ రాజేందర్ ని సన్మానించడం జరిగింది. ఇటీవలే రాజేందర్. ఆమీనాబాద్ మోడల్ స్కూల్ నుండి బుధరావుపేట్ కు బదిలీపై రావటం జరిగింది. ఈ కార్యక్రమం లో నర్సంపేట ఖానాపూర్ మండలాలకు సంభందించిన వివిధ పాఠశాల.ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఆర్ పి లు పాల్గొన్నారు

## శ్రీశైలం జలాశయం ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనుల పరిశీలన లో పాల్గొన్న బిఎల్ఆర్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
శ్రీశైలం జలాశయం నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లాకు 30 టీఎంసీల నీటిని అందించేందుకు నిర్మిస్తున్న 40 కిలోమీటర్ల ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సందర్శించారు. అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ దిగువన నిర్మిస్తున్న ఈ టన్నెల్ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది.రూ.4600 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును సెప్టెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గడువును నిర్దేశించి, పనులు వేగంగా పూర్తిచేయాలని నీటిపారుదల సి ఈ మరియు ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ జె పి అసోసియేట్స్‌ను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, వంశీ కృష్ణ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన విహార్స్ హెూటల్ ప్రారంభించిన

**-తిప్పన**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ అద్దంకి-నార్కెట్‌పల్లి హైవేపై రాజీవ్ నగర్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన విహార్స్ హెూటల్ (ఆర్గానిక్ ఫుడ్స్ & టిఫిన్స్)ను మాజీ శాసనసభ్యులు తిప్పన విజయ్ సింహ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. హెూటల్ నిర్వాహకులు పడిగెపాటి వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి కి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ్ సింహ రెడ్డి మాట్లాడుతూ, "మీ వ్యాపారం రోజురోజుకీ అభివృద్ధి చెందాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం ద్వారా మరింత గుర్తింపు పొందాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, అనుముల మధుసూదన్ రెడ్డి, పున్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాలి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..

**-ఆర్థిక సహాయం 50 కేజీలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు.**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామ శివారు లచ్చి నాయక్ తండాలో ఇటీవల మరణించిన బోడ అంబాలి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ..అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించిన అనంతరం ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ బాధవత్ వీరు నాయక్ భూక్య సురేష్ ముత్యం భద్రయ్య బోనగిరి స్వామి లావుడ్యా వెంకన్న భూక్య రవి ఆకుల అశోక్ బాలు నాయక్ పూల్ సింగ్ షేక్ కయాజ్ తేజవత్ శివ భూక్య రాజు బాలు నాయక్ సురేష్ దేవేందర్ వీరు వీరన్న బావు సింగ్ బాను ప్రసాద్ వీరు బోడ పూల్ సింగ్ వీరు తదితరులు పాల్గొన్నారు..

## ఓటు హక్కుపై అవగాహన

**-పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్**



**వనపర్తి తరంగాలు**
వనపర్తి లోని తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ ఏ.రాజేంద్రప్రసాద్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్నికలలో ఓటు హక్కును నిష్పక్షపాతంగా నిజాయితీగా ఉపయోగించుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని సూచించారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# లెక్కతేలని మత్తడి పేల్చిన వ్యవహారం





**-మత్తడి పేల్చివేత ఘటనలో నలుగురు నిందితుల అరెస్టు**
**-మూల కారకులను వదిలేశారంటూ స్థానికుల అసహనం**

తరంగాలు ప్రతినిధి/చెన్నూర్

చెన్నూరులోని శనిగకుంట మత్తడిని బాంబులు అమర్చి పేల్చివేసిన ఘటన గత నాలుగు రోజులుగా దుమారం లేపుతుండగా, శుక్రవారం రోజున పోలీసులు మత్తడి కేసును సుఖాంతం చేశారు. మత్తడి పేల్చివేత ఘటనలో చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ భర్త పెండ్యాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీం మధూకర్, రాసమల్ల శ్రీనివాస్ తో పాటు మంచిర్యాల పట్టణానికి చెందిన గోగుల దానయ్యలను నిందితులుగా గుర్తించి, చెన్నూరు విలేఖరులు. మంచిర్యాల డీసీపీ ఎగ్గిడి భాస్కర్ ఆధ్వర్యంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు సిఐ రవీందర్ తో కలిసి చెన్నూరు పోలీస్ స్టేషన్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. వర్షాకాల నేపథ్యంలో జనావాస ప్రాంతాల్లోకి చెరువు నీరు చేరుతుందనే నెపంతో మత్తడిని డిటోనేటర్లు పెట్టి పేల్చేశారని, వారి నుండి పేల్చివేతకు వినియోగించిన ఓ ట్రాక్టరు, నాలుగు డిటోనేటర్లు, ద్విచక్ర వాహనంతో పాటు రెండు సెల్ ఫోన్లు, వైర్లు జప్తు చేశామని, మత్తడి పేల్చివేత ఘటనలో రియల్ దందానే కారణం అంటూ స్థానికంగా తీవ్ర చర్చనీయం అవుతున్న నేపథ్యంలో చెరువు ఆవరణలో స్థలం కలిగి ఉన్న గొడిసెల బాపురెడ్డి, రాంలాల్ గిల్దాతో పాటు మరి కొందరి హస్తం ఉందనే కోణంలో సైతం విచారణ చేపట్టి, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లాడిస్తామని డీసీపీ తెలపగా, స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. మత్తడి పేల్చివేతలో మూల కారకులు తప్పించుకున్నారని, నిందితులకు నిషేధంలో ఉన్న పేలుడు సామాగ్రి ఎక్కడి నుండి లభించిందనే విషయాన్ని కనిపెట్టలేకపోయారని, అధిక వర్షాల నేపథ్యంలో కూడా చెరువు సమీప ఇళ్లలోకి నీరు చేరిన దాఖలాలు ఎన్నడూ లేనప్పటికీ పోలీసులు పూర్తి విచారణ చేపట్టకుండానే కేసును నీరుగార్చారని, మత్తడి పేల్చివేతకు మూడు రోజుల ముందే నిందితులు కొంత మత్తడిని ధ్వంసం చేయగా, ఇరిగేషన్ అధికారులు పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకొని కారణంగానే నిందితులు అంతటి దారుణానికి ఒడిగట్టారని ఇప్పటికైనా మత్తడి పేల్చివేత ఘటనలో పూర్తి విచారణ చేపట్టి, మత్తడి పేల్చివేత ఘటనలో నిజమైన మూల కారకులకు శిక్ష పడేలా చూడాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

## భగవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**-కాంగ్రెస్ నేతల నుంచి రెండు లక్షలు అందజేత**





తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

గత నెలలో ఇందిరమ్మ కాలనీ 6వ వార్డులో పెట్రోల్ పోసుకుని అనివార్య కారణాలతో మృతి చెందిన తేజావత్ భగవాన్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తన సొంత డబ్బులు 2 లక్షల రూపాయలను కుటుంబానికి సహాయంగా అందించారు. ఈ నగదు సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, 35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శీనన్న సమక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిన్న సాయంత్రం భగవాన్ కుటుంబానికి హస్తప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 68వ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పాఠశాలల క్రీడోత్సవాలు

**-మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించిన స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీకో కో,వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడోత్సవాలలో 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు ఎస్.భాస్కర్ ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించాలని గెలవాలంటే నిరంతరం సాధన చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస్,యువజన సంఘాల అధ్యక్షులు కొండూరి బాలరాజు కాటేపల్లి ఉపేందర్, బచ్చు శ్రీనివాస్ బత్తిని సైదులు,వ్యాయామ ఉపాధ్యాయులు జి. స్వామిరాజు, జి.చండీ ప్రసాద్,ఏ మల్లేశం, సంధ్యారాణి, రాంప్రసాద్, జయరాణి, మాధవి, ఉపాధ్యాయులు, జిలానీ, శివాజి, స్వామి, లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని జ్ఞాపకార్థం భోజన ప్లేట్లు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన తల్లిదండ్రులు





తరంగాలు న్యూస్ - నర్సింహులపేట

నర్సింహులపేట మండలంలోని లలితండకు చెందిన గుగులోతు భీముడు - పద్మ కుమారుడు చంద్రకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా తమ కుమారుని 28వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తమ కుమారుని జ్ఞాపకార్థం సుమారు 200 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు, పెన్నులు, నోట్ పుస్తకములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీముడు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నా కుమారుడు అకస్మాత్తుగా మా నుండి దూరమై మమ్మల్ని ఒంటరివారిని చేసి వెళ్లిపోయాడని వాపోయారు. మా కుమారుడు జ్ఞాపకార్థం మా వంతు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇదే విషయమై స్థానిక ఏఎస్ఐ వెంకన్న, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ గుగులోతు చంద్రకాంత్ ప్రమాదవశాత్తు మృతి చెందడం చాలా బాధాకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి ఐకెపి ఉద్యోగులు సత్యనారాయణ, నరసయ్య, సమ్మయ్య, మల్సూర్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పై జాగ్రత్తలు తీసుకోవాలి

**-అవగాహన కల్పించిన మండలవైద్యాధికారులు డా స్వామి,డా జ్యోతి**



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి వలిగొండ మండల కేంద్రంలోని విద్యార్థులకు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని మండల వైద్యాధికారులు డాక్టర్ స్వామి,డాక్టర్ జ్యోతి లు అన్నారు.మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం రోజున నిర్వహించిన హెల్డి ఇండియా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత కాళ్లు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సుకన్య రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ శౌరి,ప్రిన్సిపల్ బాలరాజు,డీన్ శివ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు" సిలారపు దామోదర రాజనర్సింహ.

**-వారిచే ఉసిరి మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య..**



తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి భవనం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభకులు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యం వైద్య. కుటుంబ సంక్షేమ శాఖ సైన్స్ ' టెక్నాలజీ శాఖ మాత్యులు ' సిలారపు దామోదర రాజనర్సింహ.ప్రభుత్వ వైద్యశాల భవనం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. తనంతరం నెక్కొండ మండల వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిధ్య మహానంది జాతి అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య. నర్సంపేట శాసనసభ్యులు ' దొంతి మాధవరెడ్డి.ఆధ్వర్యంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. సహకారంతో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు ' సిలారపు దామోదర రాజనర్సింహ. వారిచే ప్రభుత్వ వైద్యశాల భవనం ఆవరణలో ఉసిరి మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసిన'ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు' పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.అటవీ పర్యావరణం దేవాదాయ మంత్రివర్యులు కొండ సురేఖ. మహబూబాబాద్ లోకసభ సభ్యులు 'పోరిక బలరాం నాయక్.ఛుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు ' డా" జాటోత్ రామచందర్ నాయక్.వరంగల్ జిల్లా కలెక్టర్. డా"సత్య శారద. ఆర్టికల్చర్,ఫారెస్ట్ తదితరుల అధికారులు మొదలగువారు పాల్గొన్నారు.

## మేడిగడ్డ తాండలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

**-నీటి నిల్వ ఉండకుండా చూడాలని అవగాహన కల్పిస్తున్న కార్యదర్శి వెంకటయ్య**



ఆమనగల్లు తరంగాలు

ఆమనగల్లు మండలం పరిధిలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో శుక్రవారం గ్రామ కార్యదర్శి వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడేలో భాగంగా వర్షాకాలం నేపథ్యంలో దోమల ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి చుట్టూ టైర్లు కూలర్లలో నీటి తొట్టిలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్ రాథోడ్.శ్రీను నాయక్.లాలు నాయక్.దేవు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వెల్దండ మండలంలో సాయిచంద్ జయంతి వేడుకలు



వెల్దండ తరంగాలు

వెల్దండ మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ వేద సాయి చందు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.సీనియర్ నాయకులు చల్ల మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ బాలస్వామి,మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్,యువ నాయకులు జంగిలి ఆనంద్, పోలే అశోక్,హనుమంతు నాయక్, అమర్ సింగ్ నాయక్,కొండల్ యాదవ్, పోలే చంద్రశేఖర్ ,ఈదులపల్లి శ్రీనివాసులు, జగ్గు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-ఎన్.పి.ఆర్.డి.**



**కల్వకుర్తి తరంగాలు**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఈరోజు ఎన్.పి.ఆర్.డి. వికలాంగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్న ఇంతవరకు హామీల అమలుపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని అన్నారు. వికలాంగులకు 6వేల రూపాయల పెన్షన్ ఇస్తామని, పురుష వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, 2016 వికలాంగుల రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామని హామీలు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడం లేదని అన్నారు. నిన్న ప్రకటించిన చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహకాలలో వికలాంగులకు వాటా కల్పించలేదని అన్నారు. 2016 వికలాంగుల రక్షణ చట్టం ప్రకారం ఐదు శాతం వాటా ఇవ్వాల్సి ఉన్నప్పటికీ గురువారం ప్రకటించిన చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహక పాలసీలో ఈ అంశం చేర్చలేదని అన్నారు. వికలాంగులను కేవలం పెన్షన్ దారులుగా చూస్తూ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వికలాంగుల పెన్షన్లు కూడా అందరికీ రావడం లేదని తెలిపారు. రాష్ట్రంలో 45 లక్షల మంది వికలాంగులు ఉంటే కేవలం 5 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకపోతే తీవ్ర ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. వచ్చే నెలలో హైదరాబాద్ లో ఎన్.పి.ఆర్.డి. వికలాంగుల సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతున్నాయని ఈ సమావేశాలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో వికలాంగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సాయిబాబు, రామ్ రెడ్డి పాల్గొన్నారు

# సిపిఐ పార్టీ నే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు

**-సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శులు**
**-పనస ప్రసాద్, ఎస్ కే బాష్మియా**



**తరంగాలు/ నర్సంపేటఆర్సీ :-**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నిజమైన వారసులు సిపిఐ పార్టీనే అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మందిని బలిదాన ఇచ్చి గడీల పాలనను అంతం చేయడానికి భానుచంన్ దొర బానిసత్వ వ్యతిరేకంగా నిజాం నిరంకుశ పాలనను గడగడలాడించిన పోరాట ప్రతిమ కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ పార్టీకి తప్ప వేరే ఎవరికీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యం లేదనేసి అందుకే నిజమైన వారసులు సిపిఐ పార్టీనే అనేసి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి పనస ప్రసాద్, ఎస్ కే బాష్మియా గారలు అన్నారు. ఈరోజు పర్వతగిరి మండలంలో చెరువు తండాలో అమరుల స్థూపానికి నివాళులర్పించి వారు చేసినటువంటి ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు అనంతరం రోళ్ళకళ్ళు గ్రామంలో బైరు శాంతమ్మ గారి స్థూపం వద్ద నివాళులర్పించి పర్వతగిరి మండలంలో ప్రజానాట్యమండలి కళాకారులచే అమరవీరుల నిస్మరించుకుంటూ కళారూప ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం టుక్య నాయక్ తండలో టుక్యా నాయక్ స్తూపం వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ గారు జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమం సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆరెల్లిరవి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నార రమేష్ మియాపురంగోవర్ధనా చారి ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి దామర కృష్ణ వెంకటాద్రి ఎండి యాకుబ్ రాజు సుప్రియ అయిపోయింది లలిత శ్యామ్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ అధికారుల పనితీరు సక్రమంగా ఉండాలి.

**-జడ్పీ సీఈవో నర్మదా**





**తరంగాలు న్యూస్ - నర్సింహులపేట**
ప్రభుత్వ అధికారుల పనితీరు సక్రమంగా ఉండాలి జడ్పీ సీఈవో నర్మద. శుక్రవారం మండలంలోని ఎస్సీ హాస్టల్, జెడ్ పి ఎస్ ఎస్ ప్రాథమిక పాఠశాల మరియు ఎంపీడీవో కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ అధికారుల పనితీరు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఆమె అన్నారు. ఏ ప్రభుత్వ అధికారి అయిన సక్రమంగా విధులు నిర్వహించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఎం పి ఓ కిన్నెర యాకయ్య,గ్రామ కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, ఎస్సి హాస్టల్ వార్డెన్ ఎలేందర్, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా**



**వనపర్తి తరంగాలు**
వనపర్తి జిల్లాలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గడపగడపకు వెల్లి జోరుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కట్టుబడి ఉండాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరేవేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు.

## కేసముద్రం వ్యవసాయ మార్కెట్
# చైర్మన్ గా గంట సంజీవ రెడ్డి.



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
ప్రతిష్ఠాత్మకమైన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని శుక్రవారం ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ జి ఓ విడుదల చేసింది. ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సన్నిహితుడు, కల్వల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డిని చైర్మన్ గా నియమిస్తూ మొత్తం 18 మందితో నూతన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గతంలో మార్కెట్ చైర్మన్ గా పని చేసిన అనుభవం, పార్టీలో సీనియర్ నాయకులు ఉన్న సంజీవ రెడ్డి మార్కెట్ చైర్మన్ గా నియామకం పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# నయాబజార్ కాలేజీ ఆవరణ విద్యార్థుల అధ్వర్యంలో ,విద్యార్థి యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ.

**-టీఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యం.**
**-రాష్ట్రనికి సంక్షేమ శాఖ మంత్రినీ నియమించాలి.**
**-సంక్షేమ వసతి గృహాలపై ప్రభుత్యం పట్టింపు లేదు.**
**-వరంగల్ యుద్ధబేరీని విజయవంతం చేయండి.**



**తరంగాలు/ఖమ్మం టౌన్/**
తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 22న హన్మకొండలో తలపెట్టిన విద్యార్థి యుద్ధభేరి పోస్టర్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యనారాయణ ఖమ్మం జిల్లా నయాబజార్ కాలేజీ ఆవరణలో విద్యార్థుల సంక్షంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ సంక్షేమ, గురుకుల హాస్టల్లో మెస్ చార్జీలు మూడింతలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్టూడెంట్ పే కమిషన్ ఏర్పాటు చేయడం టిఎస్ఎస్ఏ పోరాట ఫలితమే అని అన్నారు. సంక్షేమ హాస్టల్ లోని పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్లో జరిగే విద్యార్థి యుద్ధభేరి మహాసభను విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

**-కేసు నమోదు చేసిన పోలీసులు**



**తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సయిగూడెం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిని పోలీసులు అరెస్ట్ చేశారు.పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో ఎస్సై యుగేంధర్ తన సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న 11 మందిలో ఐదుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.7300 నగదు,3 బైకులు,నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.మిగతా 5 గురు తప్పించుకొని పోయారని,వారిని కూడాపట్టుకుంటామని అన్నారు.ఈ మేరకు నిందితులైన కేశ బోయిన వెంకటేష్,కొత్త వేణు గోపాల్,బుంగ లక్ష్మయ్య,వంగాల నాగార్జున,రామ నర్సింహ,వంగాల అరవింద్,కురెళ్ళ శ్రీను,వడ్ల కొండ మల్లేష్,రాచకొండ పాండు,వెంకట్ రెడ్డి అంబటి సాయిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యుగేంధర్ తెలిపారు.

# జయముఖి ఫార్మాసీ కళాశాలలో ఫార్మాకోవిజిలెన్స్ అవగాహన సదస్సు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
ఈరోజు జయముఖి ఫార్మాసీ కళాశాలలో నిర్వహించిన ఫార్మాకోవిజిలెన్స్ అవగాహన సదస్సులో విద్యార్థులకు క్షయవ్యాధి మందుల వల్ల వచ్చే దుష్ప్రభావాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన స్మిత, రోగులు ఈ దుష్ప్రభావాల గురించి అప్రమత్తంగా ఉండి, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవ మూర్తి మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో పనిచేసే నర్సులు, డాక్టర్లు. ఫార్మాసిస్టులకు ఈ అంశంపై అవగాహన కల్పించాలని, అలాగే నియంత్రణ సంస్థలకు ఈ సమాచారాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డా. నిషత్, అశ్విన్, సంతోష్ , అనిల్, రాకేష్ మరియు శ్రీలత పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ మాధవరెడ్డి



**వనపర్తి తరంగాలు**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అల్లంపూరు బిజెపి మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి 81వ జన్మదిన వేడుకల లో పాల్గొన్న రాజపేట సర్పంచ్ మాధవరెడ్డి రావుల రవీంద్రనాథ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవీంద్రనాథ్ రెడ్డి ఒక డాక్టర్ గా, మంచి రాజకీయవేత్తగా, పాలమూరులో బిజెపికి గుర్తింపు తెచ్చిన నేతగా పేరు తెచ్చుకున్నారని, ప్రస్తుతం దేశంలో ఉన్న బీజేపీ నాయకుల అందరికంటే బహుశా ఇతనే సీనియర్ గా ఉంటాడని అన్నారు. ఇలాగే ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఈ జిల్లా ప్రజలు తన సేవలు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మనజిపేట సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును రెట్టింపు ఉత్సాహంతో చేయాలి

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**



**వనపర్తి తరంగాలు**
బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి శ్రేణులు పట్టణంలోని 33 వ వార్డులో సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ.. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న బిజెపి సభ్యత్వ నమోదును ఈసారి మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు పాల్గొని పెద్ద సంఖ్యలో సభ్యత నమోదును చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు కల్పన, కవిత, సరోజ,దేవేంద్ర నాయుడు,రాయన్న సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల కోసం విద్యార్థుల ధర్నా..

## -షాద్ నగర్ డిపో మేనేజర్ తీరుపై విద్యార్థుల ఆగ్రహం





**బాలానగర్ తరంగాలు**
తాము షాద్నగర్ ప్రాంతం వెళ్లి విద్యను అభ్యసించేందుకు సరిపడా బస్సులు లేవని, దీంతో చదువుకు దూరంగా ఉండే ప్రమాదం ఉందని పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ తీరుపై విద్యార్థులు పెదవి విరుస్తున్నారు. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళేందుకు బస్సులు సరిపడలేక, అవి రాక, వచ్చిన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని నిరసిస్తూ శుక్రవారం బాలనగర్ – ఉదిత్యాల రహదారిపై ఈదమ్మ గడ్డ తండా వద్ద రాస్తారోకో నిర్వహించారు. బాలనగర్ మండలంలోని అనేక గ్రామాలు, తండాలకు చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని , వారికి సమయానికి సరిపడా బస్సులు లేక ఏరా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ సర్పంచ్ దేవజా నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్. లచ్చిరాం నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, రాములు నాయక్ తదితరులు పేర్కొంటున్నారు. విద్యార్థులతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. పిల్లలే అని కాదు వివిధ గ్రామాల నుంచి వస్తున్న గ్రామ ప్రజలు, ఉద్యోగులు ఇలా ఎందరో ప్రజలు బస్సులు సరైన టైంకు రాక తమ ఊళ్లోనే గంటల కొద్దీ ఎదురుచూడడం జరుగుతుందని వాపోయారు. సమయపాలన లేకుండా తిరుగుతున్న బస్సుల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనీ, షాద్ నగర్ డిపో మేనేజర్, ప్రభుత్వ అధికారులు స్పందించి అధిక బస్సులన్ని అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి స్థాయి అథ్లెటిక్స్ లో సిల్వర్ బహుమతి అందుకున్న విద్యార్థిని మేడి అనూష



**ఆత్మకూర్ తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ లాంగ్ జంప్ సిల్వర్ బహుమతి అందుకున్న ఆత్మకూరు ఎస్ మండలానికి చెందిన మేడి అనూష రెండవ స్థానంలో ఎంపికయింది. శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన సబ్ జూనియర్ అండర్ 16 బాలికల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో లాంగ్ జంప్ అనుష విజయం సాధించింది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తె అనూష హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొని లాంగ్ జంపులో సిల్వర్ బహుమతి అందుకుంది అనూష ఎంపిక పట్ల పలువురు అభినదించారు.

# నెల్లి పాక లో మంచి ప్రభుత్వం కార్యక్రమం



**ఎటపాక: తరంగాలు**
మండల పరిధిలోని నెల్లి పాక సచివాలయం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు జనసేన మండల ఉపాధ్యక్షులు మంద.సుబ్రమణ్యం శుక్రవారం ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టికర్స్ ను అంటించారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ఈ వంద రోజుల్లో జరిగిన మంచి కార్యక్రమాలను ఇంటి ఇంటికి వెళ్లి తెలియజేశారు. ఆ కార్యక్రమాలు 1.మెగా DSC భర్తీ, 2.పేదలకు 5 రూపాయల కే భోజనం అన్న క్యాంటిన్, 3.పింఛన్ 1000 రూపాయలు పెంచి 4000 రూపాయల పెన్షన్ పంపిణి, 4.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు , 5. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్కటవ తారీఖున జీతాలు, 5. విజయవాడ నగరం లో వరదలు వచ్చినపుడు సమర్ధవంతంగా పనిచేయడం మొదలగు వివరాలను ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ కమిటి అధ్యక్షులు ఏలూరి వెంకన్న, వి.ఆర్వో వెంకట రమణ,సచివాలయ సిబ్బంది సంధ్య, గుండి సుజాత,నాగేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం






**-ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక యజ్ఞంలా చేయాలి...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి తరంగాలు**
కొండాపూర్ డివిజన్ , అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళుతూ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా నియోజకవర్గంలో చేపట్టాలని,ప్రతి డివిజన్లలో బూత్ స్థాయి నుండి నమోదు చేపడుతూ రెండు లక్షల మందిని సభ్యులను నమోదు చేయించాలని సూచించారు, ఈ నమోదు కార్యక్రమము ద్వారా మనకు ప్రజలతో సత్సంబంధాలు పెరుగుతాయని సూచిస్తూ నమోదు కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు, ప్రతి బూత్ నుండి 300 మందికి పైగా సభ్యులను నమోదు చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంఛార్జి మహిపాల్ రెడ్డి, మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, అరవింద్, రవి నాయక్,ప్రసాద్ రెడ్డి, సరోజ, ఆత్మరాం, భాస్కర్ రెడ్డి, భన్సిలాల్, ప్రసాద్, అజయ్, చందు,మల్లేష్, మనీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సాయి చందు గారి జయంతి సందర్బంగా అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం





తెలంగాణ రాష్ట్ర గాయకులు, ఉద్యమ నాయకులు వేద సాయి చందు గారి జయంతి సందర్భంగా జడ్చెర్ల సత్యేశ్వరా అనాధ ఆశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుళ చైర్మన్ వేద రజినీ గారు ఈ యొక్క అన్నదాన కార్యక్రమం BRS పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, పార్టీ వైస్ ప్రెసిడెంట్ రచమళ్ళ యాదగిరి, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, జడ్చర్ల యూత్ వింగ్ అధ్యక్షులు వీరేష్,కెసిఆర్ సేవాదళ్ అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్నిను నాయక్, బీమగాళ్ల నర్సిములు, బైండ్ల నరసింహా, రంజిత్ నాయక్,పల్లె రవి, చంద్రయ్య, దాసు, బుర్ర అనిల్ కుమార్ నియోజకవర్గ యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు, రజిని గారు మాట్లాడుతూ సాయి చందు గారి జయంతి సందర్భంగా అనాధ ఆశ్రమంలో BRS పార్టీ నాయకుల & సాయి చందు గారి అభిమానులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మీ ప్రేమానురాగాలు ఎల్లప్పుడూ మాపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాణి అన్నారు

# సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం.

## -4వ వార్డు కౌన్సిలర్ పేర్ల యమునా జంపా.

## -రాజీవ్ నగర్ లో నూతన సీసీ రోడ్డు ప్రారంభం.



**తొర్రూరు తరంగాలు**
తొర్రూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల కన్నా సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దరమే నా లక్ష్యమని నాలుగవ వార్డు కౌన్సిలర్ పేర్ల యమునా జంప అన్నారు. శుక్రవారం తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో 4వార్డు రాజీవ్ నగర్ 9నంబర్ లైన్ కాలనిలో మునిసిపాలిటీ నిధుల నుండి మంజూరైన 15 లక్షల రూపాయల సీసీ రోడ్డును కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, నరుకుటి గజానంద్, స్థానికులతో కలసి 4వార్డు కౌన్సిలర్ పేర్ల యమున జంపన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా పీర్ల యమునా జంపన్న మాట్లాడుతూ వార్డు అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తానని... సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో వార్డు స్థానికులు చర్లపల్లి వెంకటరమణ, తూర్పాటి మదర్, తూర్పాటి శ్రీను, విజయ్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు గారు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని పలువురు ఆహ్వానించారు.

# ఇందిరా నగర్ లో సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన మేయర్



**మహేశ్వరం తరంగాలు**
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 10వ డివిజన్ లోని కుర్మల్ గూడ ఇందిరా నగర్ లో సిసి రోడ్డు నిర్మాణం పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భద్రమోని రోహిణి రమేష్, ఏఈఈ వినీల్ గౌడ్, నాయకులు భద్రమోని మధు, ఆనంద్ రెడ్డి, జంపయ్య, హరి, రాజకుమారి, కవిత, భాగ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





**కూకట్ పల్లి తరంగాలు**
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అంటూ గొప్పలు చెప్పుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లయినా వాళ్లకు సంబంధిత చెక్కులు ఇవ్వకపోవడం శోచనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ధ్వజమెత్తారు. మూడేళ్లుగా పెండింగ్లో ఉన్న 4 వందల మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన శుక్రవారం కూకట్పల్లి మండల కార్యాలయంలో లబ్ధిదారులకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పథకాలు అందేలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు స్థానిక ప్రజాప్రతినిధులు కొందరు పథకాల అమలులో ప్రోటోకాల్ అంటూ అధికారులను బెదిరిస్తున్నారని అలాంటి వ్యక్తులకు అధికారులు ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదన్నారు ప్రజాప్రయోజన పథకాల అమలును తాము దగ్గర ఉండి అమలయ్యేలా చూస్తామన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వడానికి సైతం కొందరు టిఆర్ఎస్ నాయకులు కమిషన్లు అడుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఎవరికి ఒక పైసా ఇచ్చే అవసరం లేదని రమేష్ , పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు తెలంగాణ ఉద్యమ కారుడు,వేద సాయి చందు అన్న గారి జయంతి సందర్భంగా బాలానగర్ మండల BRS పార్టీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ సుప్ప ప్రకాష్ గారి ఆధ్వర్యంలో వేద సాయి చంద్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల BRS పార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బిజినెస్

## బంగారం ధగధగలు..

### -మరో జీవిత కాల గరిష్టానికి పుత్తడి ధర..!



యూఎస్ ఫెడ్ రిజర్వు కీలక వడ్డీరేట్లు తగ్గించడంతో బంగారం ధర ధగధగ మెరుస్తోంది. దీనికి తోడు దేశీయంగా ఫెస్టివల్ సీజన్, పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో పుత్తడి ధర సరికొత్త పుంతలు తొక్కుతున్నది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.700 పెరిగి రూ.76,350లకు చేరుకున్నది. గురువారం పది గ్రాముల బంగారం (24 క్యారట్స్) ధర రూ.75,650 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. మరోవైపు, గోల్డ్ కాంట్రాక్ట్స్ అక్టోబర్ డెలివరీ ధర రూ.341 వృద్ధితో రూ.73,779 పలికింది. కిలో వెండి కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ ధర రూ.145 పుంజుకుని రూ.90,113లకు చేరుకున్నది. గత నెలలో రికార్డు స్థాయిలో బంగారం దిగుమతి జిరగిన సంగతి తెలిసిందే.దిగుమతి సుంకాలు భారీగా తగ్గించడంతో ఆగస్టు నెలలో 10.06 బిలియన్ డాలర్ల విలువైన బంగారం దిగుమతులు నమోదయ్యాయి. గతేడాది ఆగస్టు నెలలో బంగారం దిగుమతులు 4.93 బిలియన్ డాలర్లు మాత్రమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్లో కేంద్రం బంగారం, వెండిలపై దిగుమతి సుంకాన్ని 15 నుంచి ఆరు శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. చైనా తర్వాత బంగారం అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశం భారత్. అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 2,632.90 డాలర్లు పలికింది. యూఎస్ ఫెడ్ రిజర్వు కీలక వడ్డీరేట్లు తగ్గించిన తర్వాత బంగారం ధర ఒక శాతానికి పైగా పెరిగింది. ఔన్స్ వెండి ధర 31.54 డాలర్లు పలికింది.

## మార్కెట్లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బెటాలియన్ బ్లాక్..!

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన బుల్లెట్ 350 మోటారు సైకిళ్లను విస్తరిస్తోంది. తాజాగా రాయల్ ఎన్‌ఫీల్డ్ తన బుల్లెట్ 350 'బెటాలియన్ బ్లాక్' మోటారు సైకిల్‌ను శుక్రవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.1,74,730 పలుకుతుంది. ఐకానిక్ మోడల్ మోటారు సైకిల్ పలు మార్పులతో వస్తోంది వింటేజ్ డిజైన్ క్యూస్, బెటాలియన్ బ్లాక్ ఎడిషన్ మోటారు సైకిళ్లు పాత మోడల్ బైక్స్ నుంచి బెంచ్ సీట్, హ్యాండ్ పెయింటెడ్ గోల్డ్ పిన్ స్ట్రిప్స్, ట్యాంక్ అండ్ సైడ్ ప్యానెల్స్ మీద 3డీ బ్యాడ్జెస్ వంటి పలు రెట్రో ఫీచర్లను తీసుకొస్తోంది రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ 350 బెటాలియన్ బ్లాక్ మోటారు సైకిల్. స్పోక్ వీల్స్‌తోపాటు క్రోమ్ రిమ్స్, బ్లాక్ మిర్రర్స్, ఓల్డ్ లైసెన్స్ ప్లేట్, టెయిల్ లాంప్ రిమినిస్కెంట్ వంటి ఫీచర్లు జత చేశారు. జే-ప్లాట్ ఫామ్ పై రూపుదిద్దుకున్న 349సీసీ



సింగిల్ సిలిండర్, ఎయిర్ కూల్డ్ మోటారు కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 20.2 హెచ్పీ విద్యుత్, 27 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ ఉంటది. సేఫ్టీని పెంపొందించే సింగిల్ చానెల్ ఏబీఎస్‌తో కూడిన 300 ఎంఎం ఫ్రంట్ డిస్క్, 153 ఎంఎం రేర్ డ్రమ్ బ్రేక్స్ ఉంటాయి. ఇక మిలిటరీ వేరియంట్ బెటాలియన్ బ్లాక్ ఎడిషన్, బ్లాక్ గోల్డ్ స్టాండర్డ్ వేరియంట్లలో లభిస్తుందీ రాయల్ ఎన్ ఫీల్డ్ 'బెటాలియన్ బ్లాక్' మోటారు సైకిల్. ఫెస్టివ్ సీజన్ నేపథ్యంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన బుల్లెట్ బ్లాక్ బెటాలియన్ ఆవిష్కరించడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

## ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ తో జత కట్టిన టాటా మోటార్స్

టాటా మోటార్స్ తన కస్టమర్లకు ఈజీ ఫైనాన్స్ సొల్యూషన్స్ అందించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుతో చేతులు కలిపింది. ప్రారంభంలో స్మాల్ కమర్షియల్ వెహికల్స్, లైట్ కమర్షియల్ వెహికల్స్ వరకూ ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు రుణ పరపతి కల్పిస్తుంది. ఇందుకోసం టాటా మోటార్స్, ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశాయి.'ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుతో తమ ఒప్పందంతో తమ కస్టమర్లకు



నిరంతరం ఫైనాన్సింగ్ సొల్యూషన్స్ అందుబాటులోకి వస్తాయని, దేశంలోని మారుమూల ప్రాంతాలకు మా నెట్ వర్క్ విస్తరిస్తుంది' అని టాటా మోటార్స్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ వినయ్ పట్నాయక్ చెప్పారు. తమ రెండు సంస్థల మధ్య ఒప్పందంతో ఒక టన్ను నుంచి 55 టన్నులు, 10 సీట్ల నుంచి 51 సీట్లతో ప్రజా మొబిలిటీ సొల్యూషన్స్ అందించే స్మాల్ కమర్షియల్ వెహికల్స్, పికప్స్, ట్రక్కులు, బస్సుల విక్రయంతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

## బంగ్లాదేశ్ ను వణికిస్తున్న ఆకాశ్ దీప్

టీమిండియా వ్యూహం పనిచేసింది. స్పిన్ పిచ్?ను పేస్ వికెట్?గా మార్చి బంగ్లాదేశ్?కు షాక్ ఇవ్వాలనుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్ స్ట్రాటజీ వర్కౌట్ అయింది. పేస్, స్వింగ్?కు అనుకూలిస్తున్న చెన్నై వికెట్?పై బంగ్లా బ్యాటర్లకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు భారత బౌలర్లు. ఒక్కో పరుగు చేయడానికి చెమటోడ్చేలా చేస్తున్నారు. ఒక బౌలర్ అయితే ఆ టీమ్ బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు. క్రీజులో నిలదొక్కుకోవాలంటేనే భయపడేలా చేస్తున్నాడు. అతడే ఆకాశ్?దీప్. అతడి దెబ్బకు బంగ్లా బ్యాటర్లు భయపడుతున్నారు. అద్భుతమైన పేస్, అనూహ్యమైన బౌన్స్, స్వింగ్?తో అతడు వేస్తున్న డెలివరీస్? ఎదుర్కొనేందుకు ప్రత్యర్థి ఆటగాళ్లు వణికిపోతున్నారు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే బంగ్లాకు షాక్ ఇచ్చాడు ఆకాశ్?దీప్. బంగ్లాదేశ్బ్యాటర్లు జస్?ప్రీత్ బుమ్రా కోసం ప్రిపేర్ అయి వచ్చారు. అతడి స్పెల్?ను దాటితే మిగతా వాళ్లను అలవోకగా ఎదుర్కొవచ్చని.. పరుగుల వరద పారించొచ్చని అనుకున్నారు. కానీ ఇంకో ఎండ్? నుంచి బౌలింగ్ స్టార్ట్ చేసిన ఆకాశ్?దీప్ వాళ్లకు ఆ ఛాన్స్ ఇవ్వలేదు. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు వణుకు



పుట్టించాడు. ఆరంభంలోనే జాకీర్ ఖాన్ (3)ను క్లీన్?బౌల్డ్ చేశాడు. ఫుల్ లెంగ్త్ డెలివరీతో అతడ్ని బీట్ చేసి బౌల్డ్ చేశాడు. ఆ తర్వాతి బంతికే మోమినుల్ హక్ (0)ను క్లీన్?బౌల్డ్ చేశాడు. ఫుల్ లెంగ్త్?లో పడి లోపలకు దూసుకొచ్చిన బంతిని ఆడలేకపోయాడు మోమినుల్. తొలి బంతికే ఔట్ అయి నిరాశతో క్రీజును వీడాడు. గంటకు 140 కిలోమీటర్లకు తగ్గని వేగం, స్వింగ్, బౌన్స్?తో బంతులు సంధిస్తూ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు ఆకాశ్?దీప్. దిగ్గజ పేసర్ మహ్మద్ షమి లేని లోటు కనపడకుండా చేశాడు ఆకాశ్?దీప్. అతడిలాగే మెరుపు వేగంతో బంతులు విసిరాడు. బ్యాటర్లను ఊరిస్తూ ఫుల్ లెంగ్త్ డెలివరీస్ వేశాడు. వికెట్లు తీయాలనే కసితో బౌలింగ్ చేశాడు. ఫస్ట్ స్పెల్?లో 5 ఓవర్లలో 19 పరుగులు ఇచ్చి 2 కీలక వికెట్లు తీశాడు ఆకాశ్?దీప్. ఆ తర్వాత బంగ్లా బ్యాటర్లు పెవిలియన్?కు క్యూ కట్టసాగారు. పేసుగుర్రం జస్?ప్రీత్ బుమ్రా (3 వికెట్లు), స్పిన్నర్ రవీంద్ర జడేజా (2 వికెట్లు) ఆ టీమ్ పనిపట్టారు. దీంతో ఆకాశ్?దీప్ మళ్లీ బౌలింగ్? చేయాల్సిన అవసరం రాలేదు. ప్రస్తుతం బంగ్లాదేశ్ 8 వికెట్లకు 112 పరుగులతో ఉంది. ఆ టీమ్ స్కోరు 150 దాటడం కష్టంగానే ఉంది. ఈ ఇన్నింగ్స్?లో హైలైట్?గా నిలిచిన ఆకాశ్?దీప్ బౌలింగ్ చూసిన అభిమానులు.. షమి వారసుడు దొరికేశాడని అంటున్నారు. అచ్చం అతడిలాగే బౌలింగ్ చేస్తున్నాడని, రివర్స్ స్వింగ్, యార్కర్స్, స్లో బౌన్సర్స్ లాంటివి నేర్చుకుంటే మరింత డేంజరస్ బౌలర్?గా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇలాంటి బౌలర్లే మనకు కావాలని.. ఇన్నాళ్లూ ఎక్కడ ఉన్నావ్ బాస్ అని అడుగుతున్నారు. ఆకాశ్?దీప్ ఇలాగే బౌలింగ్ చేస్తూ పోతే సిరాజ్ ప్లేస్?కు ప్రమాదం పొంచి ఉందంటున్నారు.

## తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే బంగ్లాదేశ్ ఆలౌట్

### -టీమిండియాకు 227 పరుగుల ఆధిక్యం

### -రెండో రోజు ముగిసిన ఆట

బంగ్లాదేశ్‌తో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 23 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది. క్రీజులో శుభ్‌మన్ గిల్ (33లి), రిషబ్ పంత్ (12లి) ఉన్నారు. భారత్ 308 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వీ జైస్వాల్ (10), రోహిత్ శర్మ (5) పరుగులకే ఔటయ్యారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ (17) పరుగులు చేసి పెవిలియన్ బాట



పట్టాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహీద్ రానా, టస్కిన్ అహ్మద్, మెహిదీ హసన్ మిరాజ్ తలో వికెట్ పడగొట్టారు.భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులు చేసింది. కాగా.. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే ఆలౌటైంది. దీంతో టీమిండియా 227 పరుగుల ఆధిక్యం లభించింది. ప్రస్తుతం భారత్ మొత్తం ఆధిక్యం 308 పరుగులు ఉంది. ఇంకా.. ఆటకు మూడు రోజుల సమయం ఉంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో అశ్విన్ (113) సెంచరీతో చెలరేగాడు. ఆ తర్వాత.. రవీంద్ర జడేజా (86) పరుగులు చేశాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (56) అర్ధశతకంతో రాణించాడు. రిషబ్ పంత్ (39) పరుగులు చేసి భారత్ ఆధిక్యాన్ని పెంచారు. అలాగే.. బౌలర్లలో బుమ్రా చెలరేగాడు. బంగ్లా ఆటగాళ్లకు చుక్కలు చూపించాడు. తన అద్భుత బౌలింగ్ తో 4 వికెట్లు పడగొట్టి స్కోరును కట్టడి చేశాడు.

# స్పోర్ట్స్

## ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం



ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడుతోంది. 5 వన్డే సిరీస్ లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లండ్ బ్యాటింగ్, బౌలింగ్ బాగానే ఉన్నా ఎప్పటిలాగే ఇంగ్లండ్ విజయానికి ఆస్ట్రేలియన్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ అడ్డు గోడలా నిలిచాడు. హెడ్ ??అద్భుతమైన స్టైల్ లో సెంచరీ చేసి ఆస్ట్రేలియాకు విజయాన్ని అందించాడు. ఇక మొదట బ్యాటింగ్ మొదలు పెట్టిన ఇంగ్లండ్‌కు ఓపెనర్ బెన్ డకెట్ శుభారంభం అందించాడు. 91 బంతుల్లో 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడి జట్టుకు శుభారంభం అందించాడు. విల్ జాక్వెస్ కూడా 56 బంతుల్లో 62 పరుగుల హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ సాధించి జట్టును ట్రాక్ లోకి తీసుకొచ్చాడు. ఈ కారణంగా ఇంగ్లాండ్ జట్టు 315 పరుగులు చేసింది. ఇక ఆస్ట్రేలియా బౌలర్లలో మార్నస్ లాబుషాగ్నే, స్పిన్నర్ ఆడమ్ జంపా చెరో 3 వికెట్లు తీశారు. ట్రావిస్ హెడ్ 2 వికెట్లు తీశాడు. ఇక దీని తర్వాత, హెడ్ బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు ఒక ఎండ్ నుంచి వికెట్లు పడిపోతూనే ఉన్నాయి. అయితే, ఇంగ్లండ్ బౌలర్లు ట్రావిస్ హెడ్ వికెట్ కోసం తహతహలాడారు. కేవలం 20 పరుగుల వద్ద ఇంగ్లండ్ తొలి వికెట్ దక్కించుకోగా, ఆస్ట్రేలియా 169 పరుగుల వద్ద ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లను కోల్పోయింది. అయితే మరో ఎండ్ లో ట్రావిస్ హెడ్ నిలదొక్కుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లకు ట్రావిస్ హెడ్ బాగా పని పెట్టాడు. తొలుత యాభై పరుగులు చేసి, ఆ తర్వాత గేర్ మార్చి సెంచరీకి చేరుకున్నాడు. ఇక్కడితో హెడ్ ఆగలేదు. చివరి వరకు ఉండి జట్టును విజయానికి చేరువ చేశాడు. హెడ్ ??129 బంతుల్లో 20 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 154 పరుగులు అజేయంగా చేయగా, మరో ఎండ్‌లో లాబుషాగ్నే 77 పరుగులు చేశాడు. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించిన ఆస్ట్రేలియా సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

# శ్రీలీలకు ఇప్పుడు టైం బ్యాడ్.

## ఇప్పుడు శ్రీలీల ఏం చేస్తున్నది అనేదే ప్రశ్న.!



ఒక్కోసారి టైమ్ మనది కాదు అని తెలిసినపుడు.. వెయిట్ చేయడం కంటే మంచి పని మరోటి లేదు. మన టైమ్ వచ్చినపుడు మళ్లీ రెచ్చిపోవడమే..! ఇప్పుడు శ్రీలీల చేస్తున్నదిదే.రయ్‌మంటూ వచ్చి రచ్చ చేసిన ఈ భామకు ఇప్పుడు మునపట్లా ఆఫర్స్ లేవు. అందుకే ఓపిగ్గా వేచి చూస్తూ.. ఫ్యూచర్ ప్లాన్స్ సిద్ధం చేసుకుంటున్నారు శ్రీలీల. మరి ఈమె ఏం చేస్తున్నారు..టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా.. గతేడాది వరకు ఖాళీ లేకుండా ఉన్న శ్రీలీల.. ఇప్పుడు ఖాళీ అయిపోయారు. ప్రస్తుతానికి ఈమె చేతిలో మూడు సినిమాలున్నాయి. నితిన్ రాబిన్ హుడ్‌తో పాటు రవితేజ 75వ సినిమాలో నటిస్తున్నారు శ్రీలీల.దాంతో పాటు పవన్ కళ్యాణ్ ఉస్తాద్‌లోనూ నటిస్తున్నారు. వీటితో నితిన్ సినిమా పూర్తైంది.. మిగిలిన రెండూ షూటింగ్స్ జరగట్లేదు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా మొదలవ్వడానికి ఇంకా టైమ్ ఉందిదాంతో నితిన్, రవితేజ సినిమాలపైనే శ్రీలీల కెరీర్ ఆధారపడి ఉందిప్పుడు. ఈ గ్యాప్‌లో కోలీవుడ్‌పైనా ఓ కన్నేస్తున్నారు శ్రీలీల. రెండేళ్లుగా బ్రేక్ లేకుండా పని చేస్తున్న శ్రీలీల.. దొరికిన కాస్త ఖాళీ టైమ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.ఎప్పటికప్పుడు ఫోటోషూట్స్ చేస్తున్నారు. మరోవైపు హిందీలోనూ శ్రీలీలకు ఆఫర్స్ వస్తున్నాయి. అక్కడ రెండు సినిమాలు సైన్ చేసారు ఈ బ్యూటీ.సైఫ్ అలీ ఖాన్ తనయుడు ఇబ్రహీం ఖాన్ మొదటి సినిమాతో పాటు.. వరుణ్ ధావన్‌తోనూ ఓ సినిమా చేయబోతున్నారు శ్రీలీల. మొత్తానికి అన్ని ఇండస్ట్రీలు కవర్ చేస్తున్నారు ఈ బ్యూటీ. టాలీవుడ్‌లో మాత్రం తనదైన టైమ్ కోసం వేచి చూస్తున్నారు.




# హరిహరవీరమల్లు కోసం పవన్ అడుగులు

## -రెగ్యులర్ షూటింగ్లోఓ పాల్గొనేందుకు ఓకే

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'హరి హర వీరమల్లు'. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. ఏడాదిగా పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటంతో ఈ సినిమా మిగిలిన చిత్రీకరణ వాయిదా పడుతూ వస్తోంది. పవన్ పాత్రకు సంబంధించి 20 రోజుల షూట్ మాత్రమే మిగిలిఉంది. దీంతో తన సన్నివేశాలను పూర్తి చేసేందుకు పవన్‌కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రిగా తీరిక లేకుండా ఉన్న ఆయన సినిమా షూటింగ్‌కు తాజాగా సమయాన్ని కేటాయించారు. ఈనెల 23న విజయవాడలో 'హరిహర వీరమల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఇందులో పవన్ సహా కీలక నటీనటులు పాల్గొంటారు. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ నిక్ పాల్ ఆధ్వర్యంలో భారీ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు. జ్యోతికృష్ణ దర్శకత్వంలో పాన్ ఇండియాగా తెరకెక్కనున్న ఈ మూవీ ఈ ఏడాది చివరికి ప్రేక్షకుల ముందుకురానుంది. షూటింగ్ కోసం విజయవాడ పరిసర ప్రాంతాల్లో బ్లూమ్యాట్ సెట్‌ను సిద్ధం చేశారు. అందులోనే దర్శకుడు జ్యోతికృష్ణ ముఖ్య తారాగణంపై కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో పవన్ కూడా సెట్‌లో అడుగుపెట్టనున్నారు. దీనికి తగ్గట్లుగానే మరోవైపు నిర్మాణానంతర పనుల్ని చకచకా పూర్తి చేస్తున్నారు. రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరి హర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమ్‌ఖేర్, బాబీ దేవోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాత: ఏ.దయాకర్ రావు, సమర్పణ: ఏ.ఎం.రత్నం.



# ఆ సీన్ కోసం 35 టేక్‌లు తీసుకున్న జెనీలియా

కోలీవుడ్ నటుడు సిద్దార్థ్, జెనీలియా జంటగా నటించిన బ్లాక్ బస్టర్ క్లాసిక్ చిత్రం 'బొమ్మరిల్లు' . సిద్దార్థ్, జెనీలియా దర్శకుడు భాస్కర్‌తో పాటు టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు కెరీర్‌లో మర్చిపోలేని చిత్రాలలో ఇది ఒకటి. 2006లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అందుకుంది. భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రం యువతకు బాగా కనెక్ట్ అవ్వడంతో పాటు థియేటర్లో 100 రోజులు ఆడిన చిత్రంగా నిలిచింది. ఈ సినిమాతోనే దర్శకుడు భాస్కర్ 'బొమ్మరిల్లు భాస్కర్'గా మారాడు. అయితే ఈ సినిమా రేపు రీ రిలీజ్ అవుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీకి సంబంధించిన విషయాలను దర్శకుడు భాస్కర్ ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నాడు. ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా భాస్కర్ మీదా కోపంతో జెనీలియా వెళ్లిపోయినట్లు భాస్కర్ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా మొదటిరోజు షూటింగ్‌లో ఐస్‌క్రీమ్ సీన్ షూట్ చేశాం. జెనీలియా, సిద్దార్థ్ అప్పుడే వచ్చి జాయిన్ అయ్యారు. ఈ సీన్‌లో తింటావా అనే ఒక డైలాగ్ ఉంది. అయితే ఈ సీన్ కోసం రాత్రి 10 గంటలకు మొదలుపెడితే తెల్లవారేవరకు తీశాం. కనీసం 35 టేక్‌లు తీసుకున్నాను. దీంతో జెనీలియా కోపంతో నా దగ్గరికి వచ్చి ఎంటి రెండు ముక్కల డైలాగ్ చెప్పలేనా నేను అంటూ నేను ఈ సినిమా చేయను అంటూ వెళ్లిపోయింది. అయితే ఆ రోజు షూటింగ్‌కు అల్లు అర్జున్ వచ్చాడు. తానే జెనీలియా దగ్గరికి వెళ్లి అలా చేయకు. ఇది మంచి సినిమా, మంచి దర్శకుడు మొదటిరోజే జడ్జ్ చేయకు.. ఈ సినిమా చేయి అంటూ తనను ఒప్పించాడు అంటూ భాస్కర్ చెప్పుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.




# ఒకే గదిలో సుమారు 50 మంది

## ఆ సమయంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాను.

పాన్ ఇండియా లెవల్లో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో త్రిప్తి డిమ్రి ఒకరు. ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టి దశాబ్దం కావొస్తున్నా ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా క్రేజ్ సొంతం చేసుకుంది. గతేడాది విడుదలైన యానిమల్ సినిమాతో త్రిప్తి కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ మూవీతో నేషనల్ క్రష్ అనే ట్యాగ్ సంపాదించుకున్న త్రిప్తి.. ఇప్పుడు బాలీవుడ్ బ్యాక్ టూ బ్యా చిత్రాలతో దూసుకుపోతుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తు చేసుకున్నారు. సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నప్పుడు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానని.. నటిగా మారాలనుకున్నప్పుడు ఇంట్లో వాళ్లు ప్రోత్సహించినప్పటికీ చుట్టుపక్కలవాళ్లు, బంధువులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ తన తల్లిదండ్రులను భయపెట్టారని అన్నారు. "మాది ఉత్తరాఖండ్. కానీ పుట్టి పెరిగింది ఢిల్లీలో. ఫ్యామిలీ మొత్తం అక్కడే సెటిల్ అయ్యింది. చిన్నప్పటి నుంచి యాక్టింగ్ అంటే చాలా ఇష్టం. అందుకే నటిని కావాలనుకున్నాడు. ఇంట్లో వాళ్లకు చెప్పగానే కాస్త కంగారుపడ్డారు. ధైర్యం చేసి ముంబాయి వచ్చాను. ఆ సమయంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాను. ఒకే గదిలో సుమారు 50 మంది ఉండేవాళ్లం. ప్రతిరోజూ పనికోసం అనేక ప్రయత్నాలు చేసేదాన్ని. చేతిలో అవకాశాల్లేక బాధపడిన క్షణాలూ ఉన్నయా. కొన్ని సందర్భాల్లో నమ్మకం కూడా కోల్పోయా.. ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకోవాలని నిర్ణయించుకున్నాను.. కానీ ఇంటికి తిరిగి వెళ్లొద్దు అనుకున్నాను. చివరకు లైలా మజ్ను సినిమాలో అవకాశం వచ్చింది. తొలి చిత్రంతోనే మంచి రెస్పాన్స్ వచ్చింది" అంటూ చెప్పుకొచ్చింది.

# దేవర ప్రత్యేక షోలకు అనుమతి

## త్వరలోనే వెలువడనున్న ప్రకటన



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'దేవర'. జాన్వీకపూర్ కథానాయిక. రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకురానున్న ఈ మూవీ 'దేవర: పార్ట్-1' సెప్టెంబరు 27న విడుదలకు సిద్ధమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ అభిమానులకు శుభవార్త చెప్పబోతోంది. 'దేవర' స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అగ్ర కథానాయకుల సినిమాల విడుదల సమయంలో ప్రీమియర్ షోలను ప్రదర్శిస్తుంటారు. అంతేకాదు, మొదటివారం టికెట్ ధరలపెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. 'దేవర' చిత్ర బృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కలిసి స్పెషల్ షోలు, టికెట్‌ధరల పెంపునకు అనుమతివ్వాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం జీవోను విడుదల చేయనున్నారు. తొలిరోజు అర్ధరాత్రి 1గంట షోకు అనుమతివ్వడంతో పాటు, రోజూ ఆరు ఆటలను 14 రోజుల పాటు ప్రదర్శించేందుకు కూడా ఓకే చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 పెంపునకు అనుమతి కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడనుంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com